# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

ASN NEWS

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 207 బుధవారం , ఆగస్టు 26, 2026 , పేజీలు - 12 వెల : 1 /-




## త్వరత్వరగా మూసీ భూసేకరణ

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఆగష్టు25 :** మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల

మిగతా2లో...

## శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

● సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక ● పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి ● శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన




**హైదరాబాద్,ఆగష్టు25 :** శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్దిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి

మిగతా2లో...



## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్,ఆగష్టు25 :** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

రూ.840.41 కోట్లతో విస్తరణకు కేంద్రం ఆమోదం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



2లో

## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పంచి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



2లో

## సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

● వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి ● ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి జరగాలి ● నీట్ పరీక్ష పక్కాగా జరిగేలా చర్యలు ● కలెక్టర్లకకు సిఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం



2లో

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం



**హైదరాబాద్,ఆగష్టు25 :** 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి – భాజపా లడాయి' పేరుతో

మిగతా2లో...

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి

మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ




**న్యూఢిల్లీ,ఆగష్టు25 :** అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం అని కొట్టిపారేశారు.

మిగతా2లో...



## 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- పొంగులేటిని వెంటనే బర్తర్ఫ్ చేయాలి
- అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం
- బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్

**హైదరాబాద్,ఆగష్టు25 :** మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో

మిగతా2లో...

## వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి




**హైదరాబాద్ ఆగష్టు25 :** మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందు పరిచి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశామని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పష్టం చేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల

మిగతా2లో...

# శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాదించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి.

మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవన్నారు. శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యుల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మరియు మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశానికి శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హజాచరయ్యారు. వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మి, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణెలిష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.లు హాజరయ్యారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మి, వాణీ దేవి. శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలిపిన చైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు సమావేశాన్ని ప్రారంభించారు.

# 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తామని, సభను స్తంభింపజేసి అయినా బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమిషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఎలోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమిషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమిషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

**హైదరాబాద్,ఆగష్టు25:** సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలనిఅధికారులకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు.

పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు.

ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు. 'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు.

ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు.

గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు.

కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

**న్యూఢిల్లీ,ఆగష్టు25 :** తెలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి 365బీబీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుట్టాయగూడెం-ఎల్ఎన్‌డీ పేట, పట్టిసీమ- కొవ్వూరు సెక్షన్ల మధ్య 45.09 కిలోమీటర్లతో రహదారి ఉన్నతీకరణ కోసం రూ. 840.41 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 45 కిలోమీటర్ల 2 లేన్ల జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లు నిర్మించనున్నట్లు గడ్కర్ తెలిపారు. ఈ రహదారి ఉన్నతీకరణతో పోలవరం ప్రాజెక్ట్, పరిసర గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పొగాకు, చెరకు, ఫామాయిల్ తోటలతో నిండి ఉంటుందని.. ఈ హైవే అభివృద్ధితో మౌలిక సదుపాయాలు మెరుగు అవుతాయన్నారు. పంటల రవాణా వేగంగా, సురక్షితంగా జరుగుతుందని చెప్పారు. పంట పొలాల నుంచి మార్కెట్‌కు అనుసంధానం పెరుగుతుందని, స్థానికంగా జీవనోపాధి మెరుగవుతుందని గడ్కరీ పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

# వారిపై చర్యలు ఉంటాయి: మల్లు రవి

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు.

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్టలకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్‌ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, హాజరయ్యారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి



**హైదరాబాద్,ఆగష్టు25 :**రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓ-ఃూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# నేత్రదానం చేయండి-చిరంజీవిగా జీవించండి

# ఒకరి నేత్రదానంతో ఇద్దరికీ చూపు వస్తుంది

- **41వ నేత్రదాన పక్షోత్సవాల అవగాహన కార్యక్రమం ర్యాలీ**
- **జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ**







**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** నేత్రదానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఒకరి నేత్రదానంతో ఇద్దరికీ చూపు వస్తుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. కృష్ణ తెలిపారు. ఆగస్టు 25వ తారీకు నుండి సెప్టెంబర్ 8వ తారీకు వరకు 41వ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని, నేత్రదానం గురించి ప్రజలలో కల అపోహలు తొలగించి , నేత్రదానం యొక్క ఆవశ్యకత ప్రతి ఒక్కరికి తెలియ చేయాలనే ప్రధాన ఉద్దేశంతో నేత్రదాన పక్షోత్సవాల అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామని డి ఎం హెచ్ వో డాక్టర్ కే కృష్ణ తెలిపారు. మంగళవారం నాడు బిజినపల్లి మండలం పాలెం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో 41 వ నేత్రదాన పక్షోత్సవాల అవగాహన ర్యాలీని జెండా ఊపి డి ఎం హెచ్ వో డాక్టర్ కే కృష్ణ ప్రారంభించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు, సిబ్బంది, ప్రజలచే నేత్రదాన ప్రతిజ్ఞను చేయించారు. తదనంతరం విద్యార్థులకు నేత్రదాన ఆవశ్యకత గురించి డి ఎం హెచ్ ఓ డా.ఎ . కృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ కే కృష్ణ మాట్లాడుతూ నేత్రదానం ప్రతి ఒక్క కుటుంబం సంప్రదాయంగా మార్చుకోవాలని , అందులకు చూపునివ్వాలని తెలిపారు. కంటిలో పారదర్శక పొర(నల్లగుడ్డును) "కార్నియా" అంటారు. కార్నియా ఇన్ఫెక్షన్స్ వల్ల, దెబ్బల వలన, కంట్లో రసాయన పడటం వల్ల,పోషక విలువలు లోపించడం వలన,కార్నియా స్వచ్ఛత కోల్పోవడం ద్వారా అంధత్వానికి దారితీస్తుంది. వ్యక్తి మరణించిన తర్వాత ప్రతి ఒక్కరు నేత్రదానం చేయవచ్చును. అన్ని మతాల వాళ్ళ, స్త్రీ,పురుష బేధం లేకుండా నేత్రదానం ముందుగా ప్రకటించినా,ప్రకటించకపోయినా ప్రతి ఒక్కరూ చేయవచ్చును. వ్యక్తి మరణించిన 6 గంటల లోపే
నేత్రదానం చేయాలి, ఎవరైనా నేత్రదానం చేయాలంటే ఈ కింది నెంబర్లను సంప్రదించండి.

1. దత్తాత్రేయ రావు 7981069034
2. కొత్త బాలాజీ 9440876556
3. భావండ్ల వెంకటేష్ 9440847599

నేత్రదానం చేయాలని అనుకునేవారు, వ్యక్తి మరణించిన తర్వాత వెంటనే
దగ్గర్లోని ఆరోగ్య సిబ్బందికి లేదా పై నెంబర్లకు కాల్ చేసి తమ సమ్మతిని తెలియజేయాలి. మరణించిన వ్యక్తి తలకింద తలగడను ఉంచి , రెండు కండ్లపై తడిపిన దూది ఉంచాలి, వీలైతే రూములో ఏసీ కానీ కూలర్ కానీ ఆన్ చేయాలి, ఫ్యాను వేయరాదు కనీసం ఈ జాగ్రత్తలు తీసుకోవాలి అని డిఎంహెచ్వో డాక్టర్ కే కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక,గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, డిప్యూటీ సర్పంచ్ గోవింద్ శ్రీనివాసులు, జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మొయినుద్దీన్, సాయి శంకర్, ఉపాధ్యాయులు, ఆప్తాల్మిక్ మిక్ ఆఫీసర్ దత్తాత్రీరావు, కొత్త బాలాజీ, పర్యవేక్షకులు బాదం రాజేశ్వర్, సుజాత, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎంలు సరస్వతి, మల్లికా, ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బీరంగూడ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి






- **త్వరలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం.. భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యం**

**బీరంగూడ:ఆగష్టు25** ప్రముఖ పుణ్యక్షేత్రం బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధిపై దేవాదాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు మంగళవారం ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈవో దేవనాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, అర్చకులు, సిబ్బందితో సమావేశమయ్యారు.



ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తుల సౌకర్యాలు, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. బీరంగూడ ఆలయ ప్రాంగణంలో త్వరలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు కృషి చేస్తామని



విజయ రామారావు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# 22A భూములపై గులాబీ గర్జన

- **ఆగస్టు 29న అమీన్పూర్‌లో భారీ పోరుబాట**
- **హరీష్‌రావు రాక.. 15 వేల మందితో నిరసన సభ**
- **బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



**పటాన్‌చెరు:** 22A నిషేధిత జాబితాలో చేరిన భూములు, ప్లాట్లు, ఫ్లాట్ల బాధితులకు అండగా బీఆర్ఎస్ పార్టీ భారీ పోరాటానికి సిద్ధమైంది. బాధితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హత ఉన్న భూములను 22A జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 29న అమీన్పూర్‌లో భారీ నిరసన సభ



నిర్వహించనున్నారు. ఈ సభకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సుమారు 15 వేల మందితో సభను నిర్వహించనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు.

**22A బాధితుల కోసం పోరుబాట**

పటాన్‌చెరు నియోజకవర్గంలో 22A నిషేధిత జాబితా కారణంగా వేలాది మంది భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు, ఇళ్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇప్పుడు రిజిస్ట్రేషన్లు, విక్రయాల విషయంలో ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. "భూమి ప్రతి కుటుంబానికి అత్యంత విలువైన ఆస్తి. ప్రజల కష్టార్జిత సొమ్ముతో కొనుగోలు చేసిన భూములకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని గూడెం మహిపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

**15 వేల మందితో భారీ సభ**

ఆగస్టు 29న అమీన్పూర్ వేదికగా నిర్వహించనున్న నిరసన సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి 22A బాధితులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. సుమారు 15 వేల మందిని సమీకరించి భారీ నిరసన సభ నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నాయి. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరు కానుండటంతో సభకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. 22ఏ భూముల సమస్యను రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా సభను నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకత్వం సిద్ధమవుతోంది.

**"అర్హత ఉన్న భూములను తొలగించాలి"**

22A నిషేధిత జాబితాలో ఉన్న భూములను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హత ఉన్న భూములను జాబితా నుంచి తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. భూములపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరారు. భూముల విక్రయాలు, రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధితులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు బాధితుల తరఫున ఉద్యమాన్ని కొనసాగిస్తామని చెప్పారు.

**అమీన్పూర్‌కు కదలిరండి**


22A సమస్యతో ఇబ్బందులు పడుతున్న బాధితులు ఆగస్టు 29న అమీన్పూర్‌లో జరిగే నిరసన సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రజలను సమీకరించి సభను విజయవంతం చేయాలని సూచించారు. బాధితుల సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ వారి పక్షాన నిలబడి పోరాడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**సన్నాహక సమావేశం**

నిరసన సభ ఏర్పాట్లపై మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చర్చించారు. సభకు జన సమీకరణ, బాధితుల భాగస్వామ్యం, ఇతర ఏర్పాట్లపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమికి వేణుగోపాల స్వామి ఆలయం సర్వాంగ సుందరం







- **అంగరంగ వైభవంగా ఉత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు**
- **ఆలయ ధర్మకర్త, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలు**

**పటాన్‌చెరు:** శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జేపీ కాలనీలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. కృష్ణాష్టమి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త, పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

**ప్రత్యేక రంగులు.. విద్యుత్ దీపాలంకరణ**

కృష్ణాష్టమి ఉత్సవాల నేపథ్యంలో ఆలయ ప్రాకారాలకు ప్రత్యేకంగా రంగులు వేస్తున్నారు. ఆలయ గోపురం, ప్రాంగణం, పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రివేళ ఆలయం విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా కనిపించేలా ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులను ఆకట్టుకునే విధంగా అలంకరణ పనులు కొనసాగుతున్నాయి.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

కృష్ణాష్టమి సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భక్తుల రాకపోకలకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల సమయంలో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**ఘనంగా కృష్ణాష్టమి ఉత్సవాలు**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారనున్నాయి.

**"అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం"**

ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల కోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆలయ ప్రాకారాలకు రంగులు వేయడంతో పాటు విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సుందరంగా అలంకరిస్తున్నట్లు తెలిపారు. కృష్ణాష్టమి ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని శ్రీకృష్ణుడి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

**భక్తులకు ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణం**


కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక అలంకరణలు భక్తులను ఆకట్టుకోనున్నాయి. ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దుతూ భక్తులకు ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ప్రారంభమైన ఏర్పాట్లను ఉత్సవాల నాటికి పూర్తిచేసేలా పనులను వేగవంతం చేస్తున్నారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా జేపీ కాలనీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. భక్తుల సహకారంతో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

# సత్యనగర్,రవీందర్ రెడ్డి నగర్,లక్ష్మీ శ్రీకాంత్ నగర్ అభివృద్ధికి ముందడుగు



- **వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్**

**ఉప్పల్,ఆగష్టు25 (భవిష్యత్ ప్రజాపాలన):** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లోని సత్య నగర్,రవీందర్ రెడ్డినగర్, శ్రీ లక్ష్మీ శ్రీకాంత్ నగర్ మూడు కాలనీల్లో ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ లైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ఈ సమస్యను ప్రజల సమస్యగా కాకుండా తన సొంత సమస్యగా భావించి, నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అలుపెరగని కృషి చేసిన వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అకరపు అరుణ్ పటేల్. ఇటీవల రవీందర్ రెడ్డి నగర్‌లో డ్రైనేజీ పనులు పూర్తవడం, అలాగే సత్యనగర్‌లో కూడా డ్రైనేజీ పనులు పూర్తి కావడం కాలనీ ప్రజలకు ఎంతో ఆనందకం మైన విషయం.ప్రస్తుతం లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో మిగిలి ఉన్న డ్రైనేజీ పనులకు అవసరమైన పైపులు కూడా ఈరోజు అందుబాటులోకి రావడం జరిగింది. దీంతో లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు కూడా త్వరలో ప్రారంభమై పూర్తి కానున్నాయి. ఈ మూడు కాలనీల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించే దిశగా పనులు ముందుకు సాగుతున్నందుకు మనందరికీ ఎంతో సంతోషంగా ఉంది. అలాగే, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో డ్రైనేజీ పనులకు అవసరమైన పైపులు మంజూరు కావడం, పనులు ముందుకు సాగడం జరిగింది. మన కాలనీల సమస్యలను తన సమస్యలుగా భావించి, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న అకరపు అరుణ్ పటేల్ కు సత్యనగర్, రవీందర్ రెడ్డి నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్ కాలనీల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, మన కాలనీ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండే అరుణ్ పటేల్ మా మూడు కాలనీల ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.



# 58,115 మంది ఓటర్లకు నోటీసులు

- **27న గ్రామ, వార్డు సభల్లో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రదర్శన**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి- ఆగస్టు 25, చేవెళ్ల నియోజకవర్గం :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా చేవెళ్ల (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గంలో ముసాయిదా ఓటర్ల జాబితాపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ముసాయిదా జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 2,18,274 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఓటర్ల వివరాల పరిశీలనలో 51,076 వ్యత్యాసాల కేసులు, 7,039 నో-మ్యాపింగ్ ఓటర్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో మొత్తం 58,115 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. మిగతా 4లో...

# మొక్కలు నాటితేనే భావితరాలకు మనుగడ..
# పచ్చదనమే భవిష్యత్తుకు భరోసా

- **పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. నాటిన మొక్కలను సంరక్షించాలి**
- **రావిచేడ్‌లో ఘనంగా వనమహోత్సవం-2026.. ప్రజలకు సర్పంచ్ బొప్పిడి గోపాల్ పిలుపు**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** "ఈరోజు మనం నాటే ప్రతి మొక్క.. రేపటి తరాలకు అందించే జీవనాధారం. మొక్కలను నాటి వదిలేయకుండా చెట్లుగా పెంచినప్పుడే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలం" అని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ అన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. వనమహోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా మంగళవారం కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో సర్పంచ్ బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పరిసరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటుతూ వాటి సంరక్షణపై ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొప్పిడి గోపాల్ మాట్లాడుతూ.. మానవ మనుగడకు ప్రకృతి, పర్యావరణం ఎంతో కీలకమని అన్నారు. చెట్లు లేకుండా స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షాలు, సమతుల్యమైన వాతావరణం సాధ్యం కాదని పేర్కొన్నారు. నానాటికీ పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలకు పచ్చదనం పెంపొందించడం ఒక ముఖ్యమైన పరిష్కార మార్గమని తెలిపారు. మొక్కలు నాటడం కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఆయన అన్నారు. మొక్క నాటిన తర్వాత దానికి నీరు పోయడం, పశువుల నుంచి రక్షించడం, ఎండాకాలంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వంటి చర్యలు చేపట్టినప్పుడే అవి పెద్ద చెట్లుగా ఎదుగుతాయని వివరించారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కను నాటి దాని బాధ్యతను స్వయంగా తీసుకోవాలని కోరారు.





### చెట్లతోనే వర్షాలు.. పచ్చదనంతోనే ఆరోగ్యం

చెట్లు ప్రకృతికి ఊపిరితిత్తుల్లాంటివని గోపాల్ అన్నారు. చెట్లు అధికంగా ఉంటే వాతావరణంలో ఆక్సిజన్ శాతం పెరగడంతో పాటు ఉష్ణోగ్రతలు నియంత్రణలో ఉంటాయని తెలిపారు. పర్యావరణ సమతుల్యతకు అడవులు, చెట్లు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురవాలన్నా, భూగర్భ జలాలు పెరగాలన్నా, నేల సారాన్ని కాపాడుకోవాలన్నా మొక్కల పెంపకాన్ని విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత తరానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల కోసం కూడా ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. మనం ఉపయోగిస్తున్న ప్రకృతి సంపద మన సొంతం కాదని, భావితరాల నుంచి మనకు వచ్చిన బాధ్యతగా భావించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాములై పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.

### మొక్క నాటడం కంటే సంరక్షణే ముఖ్యం

"ఒక మొక్క నాటడం ద్వారా పచ్చదనానికి బీజం వేస్తాం.. దాన్ని సంరక్షించి చెట్టుగా పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు జీవనాన్ని అందిస్తాం" అని సర్పంచ్ గోపాల్ పేర్కొన్నారు. మొక్కలను నాటే కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించడం మాత్రమే కాకుండా, గతంలో నాటిన మొక్కల పరిస్థితిని కూడా పరిశీలించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలోని యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని సూచించారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఒక మొక్కను నాటి దానికి తమ పేరు పెట్టుకోవడం కంటే, దాన్ని సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచడం గొప్ప విషయమని అన్నారు.

### పచ్చని రావిచేడ్ నిర్మాణమే లక్ష్యం

రావిచేడ్ గ్రామాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజల సహకారంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు గోపాల్ తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, ఖాళీ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో అనుకూలమైన మొక్కలను నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు మొక్కల పెంపకాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంటేనే గ్రామం పచ్చగా, ఆరోగ్యంగా, ఆహ్లాదకరంగా మారుతుందని తెలిపారు. పిల్లలకు చిన్న వయసు నుంచే చెట్ల ప్రాధాన్యతను తెలియజేసి ప్రకృతిని ప్రేమించేలా ప్రోత్సహించాలని సూచించారు. వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, వాటి సంరక్షణ బాధ్యతను గ్రామస్థులు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలందరి సహకారంతో రావిచేడ్‌ను పచ్చదనంతో నిండిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు బాలకృష్ణ, రమేష్, సాయికుమార్, రాజయ్య, దేవేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి నాయక్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు. "చెట్టు మన కోసం పెరగదు.. మన తరువాత వచ్చే తరాల కోసం పెరుగుతుంది. అందుకే మొక్క నాటడం మన బాధ్యత అయితే.. దాన్ని చెట్టుగా పెంచడం మన కర్తవ్యం" అని సర్పంచ్ బొప్పిడి గోపాల్ పేర్కొన్నారు.

# రావిచేడ్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు



- **కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**
- **ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన నాయకుడు జైపాల్‌యాదవ్.. రాబోయే రోజుల్లో కల్వకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం**

**రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలను కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన ఈ వేడుకలకు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్‌యాదవ్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి జైపాల్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా గుర్క జైపాల్‌యాదవ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, రైతులు, కార్మికులు,మహిళలు,యువత సంక్షేమం కోసం ఆయన నిరంతరం పనిచేశారని పేర్కొన్నారు.

### ప్రజల మనసుల్లో చెరగని ముద్ర

జైపాల్‌యాదవ్ తన రాజకీయ ప్రస్థానంలో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేశారని నాయకులు అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో నియోజకవర్గ ప్రజలతో మమేకమై పనిచేసిన తీరు ప్రజల మనసుల్లో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించిందన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు అభినందించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. జైపాల్‌యాదవ్ మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

### కల్వకుర్తి గడ్డపై మళ్లీ గులాబీ జెండా

రాబోయే రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. "కల్వకుర్తి గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరేయడమే లక్ష్యం. పార్టీ నాయకత్వం, కార్యకర్తల సమష్టి కృషితో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేస్తాం" అని నాయకులు పేర్కొన్నారు. జైపాల్‌యాదవ్ జన్మదినం సందర్భంగా గ్రామంలో నెలకొన్న సందడి, కార్యకర్తల ఉత్సాహం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. కేక్ కట్ అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### నాయకులు, కార్యకర్తల సందడి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు బాలకృష్ణ, కృష్ణయ్య, నర్సింహ, రమేష్, సాయికుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. జైపాల్‌యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జైపాల్‌యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు.. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అభినందనలు తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- **రాంగ్‌రూట్.. ట్రిపుల్ రైడింగ్.. హెల్మెట్ లేకుండా ప్రయాణం.. సీట్‌బెల్ట్ నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే**
- **మోటార్ వాహనాల చట్ట నిబంధనలు పాటించాలి.. మహేశ్వరం ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం:** కడ్తాల్ మండలం పరిధిలోని టోల్ ప్లాజా వద్ద రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రోడ్డు భద్రతపై వాహనదారులు, యువత, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మహేశ్వరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ టి. రమేష్, ఏఎస్ఐ ఎస్. వెంకటేశ్వర్లు, డబ్ల్యూఏఎస్ఐ నిర్మల, హెచ్‌సీ చారి, పీసీ భీమ్‌రాజ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. రాంగ్‌రూట్‌లో వాహనం నడపడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొనే ప్రమాదం అధికంగా ఉంటుందని పోలీసులు హెచ్చరించారు. కొద్దిసేపు ప్రయాణ సమయం ఆదా చేసుకోవాలనే ఉద్దేశంతో రాంగ్‌రూట్‌లో వెళ్లడం ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగించడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్ చేయడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు.

### హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాణ రక్షణ కవచాలు

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించేలా చూడాలని పోలీసులు తెలిపారు. కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ కేవలం పోలీసుల భయంతో పాటించాల్సిన నిబంధనలు కావని, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలని పోలీసులు వివరించారు.


### వాహనాలకు బీమా తప్పనిసరి

ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే బీమా ఉండేలా చూసుకోవాలని పోలీసులు సూచించారు. వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులు లేదా సరుకులను తరలించడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని, అధిక బరువుతో వాహనాలు నడపడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా రద్దీ ప్రాంతాలు, మలుపులు, కూడళ్లు, పాఠశాలలు, మార్కెట్ల వద్ద వాహనాలను నెమ్మదిగా నడపాలని సూచించారు.

### మోటార్ వాహనాల చట్ట నిబంధనలు పాటించాలి

వాహనదారులు మోటార్ వాహనాల చట్టం 1988 తో పాటు అమలులో ఉన్న ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం జరిమానాలు, ఇతర చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు పాటించడం వల్ల జరిమానాల నుంచి తప్పించుకోవడం మాత్రమే కాకుండా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని పేర్కొన్నారు.





### యువతలో మార్పు రావాలి

యువత బైక్‌లపై వేగంగా వెళ్లడం, ముగ్గురు ప్రయాణించడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ప్రమాదకరంగా వాహనాలను ఓవర్‌టేక్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. "ఒక్క నిమిషం ఆలస్యం అయినా పర్వాలేదు.. ఇంటికి క్షేమంగా చేరుకోవడమే ముఖ్యం" అనే విషయాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జనసేన పార్టీ గిరిజన నాయకుడు రూప్ సింగ్ నాయక్, ఇతర నాయకులు, స్థానికులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు మనదే.. బాధ్యత కూడా మనదే!

రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు మనం చేసే ప్రతి నిర్ణయం మన ప్రాణానికే కాదు.. ఎదుటి వ్యక్తి ప్రాణానికి కూడా సంబంధించినదని పోలీసులు గుర్తుచేశారు. హెల్మెట్ ధరించండి.. సీట్‌బెల్ట్ పెట్టుకోండి.. రాంగ్‌రూట్‌లో వెళ్లొద్దు.. ముగ్గురు కలిసి ప్రయాణించొద్దు.. అతివేగానికి దూరంగా ఉండండి.. ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయొద్దు.. వాహనానికి బీమా ఉండేలా చూసుకోండి.. అధిక బరువుతో వాహనాలు నడపొద్దు. రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత. మన చిన్నపాటి జాగ్రత్తే మన కుటుంబంలో పెద్ద ఆనందాన్ని నిలబెడుతుంది.

### డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
## శ్రీ సంజయ్ జాజు ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు







**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25 :** ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుత సీజనల్ పరిస్థితులు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. అన్ని అంశాల్లో సమన్వయంతో పనిచేస్తూ, ముందస్తు చర్యలు చేపట్టి, సమర్థవంతంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# బంజారా ఆత్మగౌరవ వేడుకకు అండగా BRS రాష్ట్ర నాయకులు



- **దేవరకొండలో తీజ్ ఉత్సవాలకు 30 వేల సాయం అందించిన కేతావత్ భీల్యా నాయక్**

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్యు :** దేవరకొండ పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో రామ్ రామ్ బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవ వేడుకలకు BRS పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ రూ. 30,000 విరాళాన్ని అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులకు నగదును అందజేసి, తీజ్ పండుగ బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఇలాంటి వేడుకలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతావత్ హరిలాల్ నాయక్, నేనావత్ నాగార్జున నాయక్, రామ్ రామ్ బంజారా సంఘం కమిటీ సభ్యులు రమావత్ వంశీ, దినేష్, సీతారాం, రమేష్, చందు నాయక్, శశి, రవి, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ విధానాన్ని సవరించాలని 31న చలో సెక్రటేరియట్

- **జాతీయ మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పిల్లి సుధాకర్**

**భవిష్యత్తు ప్రజాపాలన / హిమాయత్ నగర్ :** మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు డిమాండ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 31న 'చలో సెక్రటేరియట్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిద్ధంతుల కొండబాబు తెలిపారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో "చలో సెక్రటేరియట్" కు సంబంధించిన కరపత్రాన్ని ఆయన పలువురు నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వారు ఆరోపించారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ 99లో మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, 20 పాయింట్లలోపు రెండు పాయింట్లు మాలలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు నేతలు బత్తుల లింగం, మన్నె బాబురావు, ఆశోద భాస్కర్, నాయకోటి రవికాంత్, గొడెల్లి శేఖర్, సామల అశోక్, మెట్టు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.



### గంగాపురం లక్ష్మణ్ కుటుంబానికి BRS నేత భీల్యానాయక్ పరామర్శ

# రూ.10 వేల ఆర్థిక సాయం





● లక్ష్మణ్ మృతి తీరని లోటు : BRS రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య:** దేవరకొండ పట్టణానికి చెందిన గంగాపురం లక్ష్మణ్ మృతి చెందడం చాలా బాధాకరమని దీ=హా పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, లక్ష్మణ్ మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, తన వంతుగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కేతావత్ హరిలాల్ నాయక్, యండి ఖాజా, నేనావత్ నాగార్జున నాయక్, యండి ఫిరోజ్, చొల్లేటి మణి తదితర నాయకులు పాల్గొన్నారు.


# జలసిరి పనులకు శ్రీకారం..
# పచ్చదనానికి ప్రాధాన్యం

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 25, చేవెళ్ల నియోజకవర్గం:** దోబీపేట గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా పైకప్పు వర్షపు నీటి సేకరణ వ్యవస్థ నిర్మాణ పనులను ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకుని భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఈ నిర్మాణాలు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం దొంతాన్‌పల్లి గ్రామంలో వనమాసం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ రాఘువేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.





## ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు.. యువకుడి మృతి





**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 25, చేవెళ్ల నియోజకవర్గం :** వెల్‌స్పన్ కంపెనీ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. మాచనపల్లికి చెందిన చర్ల శివకుమార్ (22), కుల సురేష్ (20) ద్విచక్ర వాహనంపై హైతాబాద్ వైపు వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శివకుమార్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో తొలుత షాద్‌నగర్‌కు, అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆగస్టు 25న మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు శివకుమార్ మృతి చెందాడు. సురేష్‌తో పాటు మరో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తికి కూడా గాయాలైనట్లు సమాచారం. ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ శ్రేణులకు గుడుపల్లి పెంటారెడ్డి పిలుపు

● రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికపై కీలక భేటీ

● చేవెళ్ల నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరు కావాలి



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 25, చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ నెల 26న మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడుపల్లి పెంటారెడ్డి తెలిపారు. మూర్తుజ గూడలోని బాగీచా ఫాంహౌస్‌లో ఉదయం 10గంటలకు జరిగే సమావేశానికి పార్టీ పరిశీలకులు పి.వి.మోహన్, టీపీసీసీ పరిశీలకుడు పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, ఈ.వి. శ్రీనివాస్‌రావు తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సహకార సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, జిల్లా, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయ వంతం చేయాలని గుడుపల్లి పెంటారెడ్డి కోరారు.

# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి



● స్వాతంత్ర్య సమరయోధురాలి సేవలకు ఘనమైన గుర్తింపు ఇవ్వాలి

● మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన వీరనారి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తాం

స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళలను చైతన్యపరిచి, మాతృభూమి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధురాలు సంగం లక్ష్మీబాయి పేరును సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సైదాబాద్ ప్రాంతానికి చెందిన సంగం లక్ష్మీబాయి సేవలకు ఇది సముచితమైన గౌరవమని ఆయన పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మాలక్‌పేట ఫైర్‌స్టేషన్, చంచల్‌గూడ జైలు నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా సంతోష్‌నగర్ చౌరస్తా వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జికి స్థానికంగా పుట్టి, ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన సంగం లక్ష్మీబాయి పేరు పెట్టడం చారిత్రక నిర్ణయంగా నిలుస్తుందని అన్నారు.

**మహిళా చైతన్యానికి మార్గదర్శి**

సంగం లక్ష్మీబాయి కేవలం ఒక స్వాతంత్ర్య సమరయోధురాలు మాత్రమే కాదని.. మహిళల్లో పోరాట స్ఫూర్తిని నింపిన ధైర్యశాలి అని వినయ్ కిషోర్ యాదవ్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన ఉద్యమాల్లో ఆమె చురుకుగా పాల్గొని పలుమార్లు జైలు జీవితం అనుభవించారని గుర్తుచేశారు. సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమంలో ఆమె పాల్గొన్నారని, అనంతరం 1930లో మహాత్మాగాంధీ పిలుపు మేరకు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని అరెస్టయ్యారని తెలిపారు. 1932లో జరిగిన శాసనోల్లంఘన ఉద్యమంలోనూ పాల్గొని ఏడాది పాటు జైలు జీవితం గడిపారని పేర్కొన్నారు.

**నిజాం వ్యతిరేక పోరాటంలోనూ కీలక పాత్ర**

హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమంలోనూ సంగం లక్ష్మీబాయి కీలక పాత్ర పోషించారని వినయ్ కిషోర్ యాదవ్ తెలిపారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం ఆమె చేసిన కృషి నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమన్నారు. రాజకీయ రంగంలోనూ ఆమె తనదైన ముద్ర వేశారని తెలిపారు. లోక్‌సభకు మూడుసార్లు ఎన్నికైన తొలి మహిళల్లో ఒకరిగా ఆమె గుర్తింపు పొందారని, హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికై డిప్యూటీ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు.

**ప్రజాసేవలో చెరగని ముద్ర**

సంగం లక్ష్మీబాయి ప్రజా జీవితాన్ని రాజకీయ పదవులకే పరిమితం చేయకుండా సామాజిక సేవకు అంకితం చేశారని వినయ్ కిషోర్ యాదవ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా, ఏపీ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీల్లో వివిధ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అనాథలు, నిరాశ్రయులు, నిరుపేద మహిళల సంక్షేమం కోసం ఆమె స్థాపించిన ఇందిరా సేవా సదన్ విశేష సేవలు అందించిందని గుర్తుచేశారు. ఆ సంస్థకు మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ సహకారం అందించారని తెలిపారు.




**బ్రిడ్జికి పేరు పెట్టడం చరిత్రకు గౌరవం**

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టడం కేవలం ఒక పేరు మార్పు కాదని.. అది ఒక మహనీయురాలి చరిత్రను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే గొప్ప నిర్ణయమని వినయ్ కిషోర్ యాదవ్ అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఈ వంతెనకు ఆమె పేరు పెట్టడం ద్వారా సైదాబాద్ ప్రాంతానికి, హైదరాబాద్ నగరానికి, తెలంగాణ ప్రజలకు ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. "వంతెనపై ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సంగం లక్ష్మీబాయి పేరు కనిపించాలి.. ఆమె చరిత్ర తెలుసుకోవాలి.. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి చేరాలి" అని ఆయన అన్నారు.

**ముఖ్యమంత్రికి వినతిపత్రం**

సంగం లక్ష్మీబాయి సేవలను గుర్తిస్తూ సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి ఆమె పేరు పెట్టాలని కోరుతూ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తామని వినయ్ కిషోర్ యాదవ్ తెలిపారు. ఇది ఎలాంటి రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న డిమాండ్ కాదని.. ఒక స్వాతంత్ర్య సమరయోధురాలికి సమాజం అందించాల్సిన గౌరవంగా చూడాలని ఆయన కోరారు.

**కులమతాలకు అతీతంగా ప్రజల ఆకాంక్ష**

మాలక్‌పేట, యాకుత్‌పురా, సైదాబాద్, సంతోష్‌నగర్ ప్రాంతాల ప్రజలు, బస్తీ వాసులు, కాలనీ సంక్షేమ సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు కూడా సంగం లక్ష్మీబాయి పేరును బ్రిడ్జికి పెట్టాలని కోరుతున్నారని తెలిపారు. కులం లేదు.. మతం లేదు.. రాజకీయ భేదాలు లేవు.. దేశం కోసం పోరాడిన మహనీయురాలికి గౌరవం ఇవ్వాలన్నదే ప్రజల ఆకాంక్ష అని ఆయన అన్నారు.

**చరిత్రను గౌరవిస్తేనే భావితరాలకు స్ఫూర్తి**

స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు సమాజంపై కూడా ఉందని వినయ్ కిషోర్ యాదవ్ అన్నారు. సంగం లక్ష్మీబాయి వంటి వీరనారుల చరిత్రను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా.. ప్రజలు నిత్యం చూసే ప్రదేశాలకు వారి పేర్లు పెట్టడం ద్వారా వారి సేవలను చిరస్మరణీయం చేయవచ్చన్నారు. "సంగం లక్ష్మీబాయి పేరు ఒక వంతెనకు పెట్టడం అంటే.. ఒక చరిత్రకు గౌరవం ఇవ్వడం. ఒక తరం పోరాటాన్ని మరో తరానికి పరిచయం చేయడం. మహిళా శక్తికి సెల్యూట్ చేయడం. స్వాతంత్ర్య సమరయోధురాలి త్యాగాలను స్మరించుకోవడం" అని ఆయన పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలని, ఈ నిర్ణయాన్ని త్వరితగతిన ప్రకటించాలని తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ కోరారు.

# నకిలీ దస్తావేజులతో భూబాగోతం..
# నలుగురు కటకటాల్లోకి!

● 31 ఎకరాలకుపైగా విలువైన భూమిపై కన్ను.. యజమానుల సంతకాలు ఫోర్జరీ

● అంగీకారం లేకుండానే భూమి అభివృద్ధికి ఒప్పుకున్నట్లు నకిలీ పత్రాలు.. లేఅవుట్ పేరుతో అక్రమ లాభాలకు ఎత్తుగడ

● 18 పేజీల అసలు అభివృద్ధి ఒప్పంద పత్రం స్వాధీనం.. మిగిలిన నిందితుల కోసం పోలీసుల వేట



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని:** భూముల ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ.. అమాయక భూ యజమానులే లక్ష్యంగా కొందరు మోసగాళ్లు పన్నిన పన్నాగం బట్టబయలైంది. యజమానుల అనుమతి లేకుండానే వారి సంతకాలను నకిలీ చేసి.. భూమి అభివృద్ధికి వారు అంగీకరించినట్టుగా పత్రాలు సృష్టించి.. విలువైన భూమిని కాజేసేందుకు సాగించిన కుట్రకు కందుకూరు పోలీసులు చెక్ పెట్టారు. నకిలీ దస్తావేజులు సృష్టించి భూ యజమానులను మోసం చేసేందుకు ప్రయత్నించిన కేసులో నలుగురిని అరెస్టు చేశారు. కందుకూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని 151, 152, 153, 165, 166 సర్వే నంబర్లలో మొత్తం సుమారు 31 ఎకరాల 36 గుంటల భూమి ఈ వ్యవహారానికి కేంద్రబిందువుగా మారింది. కొంతమంది భూ యజమానులు ఎలాంటి సమ్మతి తెలపకపోయినా.. వారి సంతకాలను అచ్చుగుద్దినట్టుగా నకిలీ చేసి, వారు భూమి అభివృద్ధికి అంగీకరించినట్లు చూపిస్తూ అభివృద్ధి ఒప్పందం-తిరుగులేని సాధారణ అధికార పత్రం పేరుతో నకిలీ దస్తావేజును సిద్ధం చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.



**సంతకాలు నకిలీ.. పత్రాలు బూటకం!**

భూ యజమానుల ప్రమేయం లేకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేసి పత్రాలు రూపొందించినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఆ నకిలీ పత్రాలను అడ్డుపెట్టుకొని భూమిని అభివృద్ధి చేయడం.. స్థల విభజన చేసి విక్రయించడం ద్వారా అక్రమంగా ఆర్థిక లాభం పొందేందుకు నిందితులు పన్నాగం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. భూమి యజమానుల అనుమతి లేకుండా వారి హక్కులను దెబ్బతీసేలా పత్రాలు సృష్టించడం తీవ్ర నేరమని పోలీసులు పేర్కొన్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో భూ యజమానుల్లో ఆందోళన వ్యక్తమైంది.

**నలుగురి అరెస్టు.. కీలక ఆధారం చిక్కింది**

కేసు దర్యాప్తును వేగవంతం చేసిన కందుకూరు పోలీసులు ఆగస్టు 24న నలుగురు నిందితులను అరెస్టు చేశారు.
మొదటి నిందితుడు పోలిశెట్టి మల్లికార్జున,
రెండో నిందితుడు మర్రిపల్లి శ్రీనివాస్,
మూడో నిందితుడు వాడల రాజేంద్రనాథ్,
నాలుగో నిందితుడు ఆదిక మంజునాథ్ రెడ్డిలను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి కేసుకు కీలకమైన 18 పేజీల అసలు అభివృద్ధి ఒప్పందం-తిరుగులేని సాధారణ అధికార పత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పత్రం దర్యాప్తులో కీలక ఆధారంగా మారింది.

**భూబాగోతం వెనుక ఇంకెవరు?**

ఈ వ్యవహారం వెనుక మరికొందరి ప్రమేయం ఉందా? నకిలీ పత్రాల తయారీలో ఎవరి సహకారం ఉంది? భూమిని అభివృద్ధి చేసి స్థలాలుగా మార్చే ప్రయత్నంలో ఇంకెవరైనా భాగస్వాములుగా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.
కేసులో మిగిలిన నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.





నకిలీ దస్తావేజుల ఆధారంగా భూములపై కన్నేసిన ముఠా మొత్తం గుట్టును రట్టు చేసేందుకు పోలీసులు ఆధారాలను సేకరిస్తున్నారు.

**భూయజమానుల హక్కులకు రక్షణ**

భూమి యజమానుల సంతకాలు, సమ్మతులు లేకుండా నకిలీ పత్రాలు సృష్టించి భూములను హస్తగతం చేసుకునే ప్రయత్నాలకు కందుకూరు పోలీసులు అడ్డుకట్ట వేశారు. విలువైన భూముల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ భూములకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు. 31 ఎకరాలకుపైగా భూమి.. నకిలీ సంతకాలు.. బూటకపు దస్తావేజులు.. అక్రమ లాభాల ఎత్తుగడ.. నలుగురి అరెస్టు.. కీలక పత్రాల స్వాధీనంతో ఈ భూబాగోతం కందుకూరులో చర్చనీయాంశంగా మారింది. కేసు దర్యాప్తు కొనసాగుతుండటంతో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

## చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

●రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25:** ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్లో 86 శాతంమొక్కలు నాటాము.. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5. 32 కోట్ల మొక్కలను నాటడం జరిగింది. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి. ప్రతి మొక్కను సంరక్షిస్తూ 100 శాతం మనుగడ సాధించాలి. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలి. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలి. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్టంగా ఉండేలా చూడాలి. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలి. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలి. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలి. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలి. ఎన్ ఎం ఎస్ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలి. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలి. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలి. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలి. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలి. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలి. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి.



# టీపీసీసీ సోషల్ మీడియా నూతన చైర్మన్ నవీన్ పెట్టంకు ఘన అభినందనలు

- **నూతన బాధ్యతలు స్వీకరించిన నవీన్ పెట్టంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**
- **పార్టీ బలోపేతంలో సోషల్ మీడియా కీలకం.. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడంలో మరింత క్రియాశీలకంగా పనిచేయాలని ఆకాంక్ష**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నవీన్ పెట్టంను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుత ఆధునిక రాజకీయాల్లో సోషల్ మీడియా అత్యంత కీలకమైన వేదికగా మారిందని అన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, నాయకుల సందేశాలను క్షణాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

**పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌గా నవీన్ పెట్టం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో సోషల్ మీడియా విభాగం చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గొంతుకగా సోషల్ మీడియా వేదికను మరింత బలోపేతం చేయాలని సూచించారు. యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాలతో అనుసంధానం చేసి, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నూతన సాంకేతికతను సమర్థంగా వినియోగించాలని పేర్కొన్నారు.

**కొత్త బాధ్యతలతో కొత్త ఉత్సాహం**

నవీన్ పెట్టం నూతన బాధ్యతలు స్వీకరించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందని నాయకులు తెలిపారు. పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేసి, ప్రతి కార్యకర్తకు డిజిటల్ వేదికపై సముచిత స్థానం కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. "సోషల్ మీడియా కేవలం ప్రచార వేదిక మాత్రమే కాదు.. ప్రజల సమస్యలను తెలుసుకునే వేదిక కూడా. ప్రజల మాటను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లే వారధిగా సోషల్ మీడియా విభాగం పనిచేయాలి" అని నాయకులు పేర్కొన్నారు. నూతన బాధ్యతల్లో నవీన్ పెట్టం విజయవంతంగా రాణించి టీపీసీసీ సోషల్ మీడియా విభాగాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేలా ముందుకు తీసుకెళ్లాలని శుభాకాంక్షలు తెలిపారు.

**అభినందనల వెల్లువ**

నవీన్ పెట్టంను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నవీన్ పెట్టంకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. నూతన బాధ్యతలు పార్టీకి, సోషల్ మీడియా విభాగానికి మరింత శక్తిని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

- **విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ యూత్ కాంగ్రెస్ ధర్నా**
- **అమిత్ షా దిష్టిబొమ్మ దహనం.. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**




**రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను నిరసిస్తూ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలో ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి లాఠీచార్జ్‌కు పాల్పడటం తీవ్రంగా ఖండించదగిన విషయమని నాయకులు అన్నారు.

**విద్యార్థులపై లాఠీచార్జ్ దారుణం**

ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండించారు. విద్యార్థులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తుంటే వారిపై బలప్రయోగం చేయడం సరికాదని అన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి ఆందోళనలకు పరిష్కారం చూపేందుకు చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని దేప భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు.

**ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు**

విద్యార్థులు, యువత తమ సమస్యలపై ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజమైన ప్రక్రియ అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేయడం కాకుండా వారి సమస్యలను వినడం, పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, విద్యార్థులతో చర్చించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

**కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

ధర్నా సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "విద్యార్థుల గొంతును అణచివేయడం కాదు.. వారి సమస్యలను పరిష్కరించాలి. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలి" అంటూ నాయకులు నినదించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి వడివడిగా అడుగులు

- **15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి**
- **అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలో**
- **ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీ డ్రా**
- **మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం**
- **సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25 :** హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర, 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ (ఎల్ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్‌డబి క్వార్టర్స్,పోచారం (ఎల్ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి తెలిపారు.

**మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల ఎంపిక**

క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం లో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత ప్లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20-25 గజాల భూమిని లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్ధిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు. ఇంత విలువైన ఆస్తిని పేద కుటుంబానికి అందించడంతో పాటు, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తోందని లబ్ధిదారుడి వాటా కేవలం రూ.6 లక్షలు మాత్రమే, అది కూడా నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించామన్నారు. జీవితాంతం అద్దె ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నుంచి ఒక పేద కుటుంబాన్ని బయటకు తీసుకువచ్చి, నగరంలోనే సొంతింటి యజమానిగా నిలబెట్టడమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యమన్నారు.

# నషా ముక్త్ ఛాంపియన్‌షిప్" క్రికెట్ పోటీలను ప్రారంభించిన జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ బుష పర్వతాలు



- **సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజాయి, మద్యం, డ్రగ్స్ కి వ్యతిరేకంగా "నషా ముక్త్ ఛాంపియన్‌షిప్ - 2026"**

**జనగామ:** గంజాయి, మద్యం, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు యువత, విద్యార్థులను దూరంగా ఉంచడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించేందుకు సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నషా ముక్త్ ఛాంపియన్‌షిప్ - 2026" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా జనగామలోని ప్రెస్టన్ క్రీడా మైదానంలో రెండు రోజుల క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ పోటీలను జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ బుష పర్వతాలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 2వ వార్డు కౌన్సిలర్ రామగళ్ల విజయ్, 18వ వార్డు కౌన్సిలర్ గొపగాని సుగుణాకర్ గౌడ్, ప్రెస్టన్ పాఠశాల కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. యువత, విద్యార్థులను మద్యం, సిగరెట్, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు తదితర వ్యసనాలకు దూరంగా ఉంచడం, వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించడం కోసం రెండు రోజుల పాటు క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ బుష పర్వతాలు మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడల వైపు మళ్లించేందుకు సోషల్ వాయిస్ ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. యువత ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదగడానికి ఇటువంటి




అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. "క్రీడలతో స్నేహం - మత్తు పదార్థాలకు దూరం" అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.


# 58,115 మంది ఓటర్లకు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి.** నోటీసులు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న కారణానికి సంబంధించిన తగిన ఆధారాలతో విచారణకు హాజరు కావాలని సూచించారు. ఓటర్ల జాబితాసవరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 20మంది ఎన్నికల నమోదు అధికారులు నియమించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27న గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచను న్నారు. ప్రజలు తమ పేర్లు, కుటుంబ సభ్యుల పేర్లు, ఇతర ఓటరు వివరాలను జాగ్రత్తగా పరిశీలించి తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. జాబితాలో అర్హత ఉన్నప్పటికీ పేరు లేకపోతే ఫారం-6 ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అనర్హులైన వ్యక్తుల పేర్లు జాబితాలో ఉన్నట్లు జాబితాలో ఉన్నట్లు గుర్తిస్తే ఫారం-7 ద్వారా అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని తెలిపారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజల సహకారం అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

# ఫోర్జరీ సంతకాలతో భారీ అవినీతి

- **నిందితుడితో పాటు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలి.**
- **ప్రభుత్వానికి పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ రాయకంటి పవన్ కుమార్ విజ్ఞప్తి.**

**ఖైరతాబాద్, ఆగస్టు 25(భవిష్యత్ ప్రజాపాలన):** ఫోర్జరీ సంతకాలతో తన రైస్ మిల్లు పేరును దుర్వినియోగం చేస్తూ కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన రైస్ మిల్లర్ రాయకంటి పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన సమస్యలను మీడియా ముందు వివరించారు. మంథనిలో తాను 'పవనసుత రైస్ మిల్' పేరుతో రైస్ మిల్లును ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నానని పవన్ కుమార్ తెలిపారు. అదే ప్రాంతంలో శ్రీ లక్ష్మీ రైస్ మిల్ నిర్వహిస్తున్న సత్యనారాయణపై గతంలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిందని పేర్కొన్నారు. తనను నమ్మించి, తన లెటర్‌హెడ్‌లను దుర్వినియోగం చేసి ఫోర్జరీ సంతకాలతో సత్యనారాయణ అక్రమాలకు పాల్పడ్డారని పవన్ కుమార్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం, ప్రమేయం లేకపోయినా




తనను బాధ్యుడిగా చూపించే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడిన వ్యక్తికి పౌరసరఫరాల శాఖకు చెందిన కొందరు ఉన్నతాధికారులు సైతం సహకరించారని ఆయన ఆరోపించారు. తన సంతకాలను ఫోర్జరీ చేసి, తన రైస్ మిల్లు పేరును ఉపయోగించి జరిగిన లావాదేవీలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. తన ప్రమేయం లేకుండా జరిగిన అక్రమాలకు తనను బాధ్యుడిగా చేస్తే తీవ్రంగా నష్టపోయి కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోవడం తప్ప తనకు మరో మార్గం ఉండదని పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి, పౌరసరఫరాల శాఖలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ సంతకాల వ్యవహారంలో అసలు దోషులను గుర్తించి కఠినంగా శిక్షించడంతో పాటు, వారికి సహకరించిన అధికారులు ఎవరైనా ఉంటే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రాయకంటి పవన్ కుమార్ కోరారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని**

**సికింద్రాబాద్, ఆగస్టు 25 (భవిష్యత్ ప్రజాపాలన న్యూస్):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లోని సింది కాలనీలో గల వెంకట్రావ్ పార్కులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. అనంతరం కాలనీ వాసులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్కును పరిశీలించిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు స్థానికులు పార్కులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించారు. దీనిపై స్పందించిన ఆయన అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తలసాని సూచించారు. పచ్చదనం పెరిగితే కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు, రహదారుల వెంట, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు తెలిపారు. ఫలితంగా 2021 నాటికి అటవీ విస్తీర్ణం 21,214 చదరపు కిలోమీటర్లకు పెరిగిందని వివరించారు. భవిష్యత్ తరాలకు మనం అందించాల్సింది ఆస్తులు, అంతస్తులు కాదని, ఆరోగ్యవంతమైన జీవితమని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ సర్కిల్ డీ.సీ పుష్పలత, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, సత్యనారాయణ, ఏఈ చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, రాంగోపాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, అరుణ్ భట్, గణేష్, కోటేశ్వర్ గౌడ్, దీపక్ గుప్తా, చంద్రప్రకాశ్, కాలనీ వాసులు ప్రవీణ్, పత్తిపాక సంజయ్ తదితరులు పాల్గొన్నారు.






## ఎంసీఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్‌లో మూసీ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25 :** హాజరైన సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగా రెడ్డి జిల్లా నారాయణ రెడ్డి,మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహా రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలి. ల్యాండ్ పోలింగ్ పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలి. ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్,అసైన్డ్ భూముల సేకరణ పైన స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలి.. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసుకోవాలి. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లు పిలవాలి. ప్రాజెక్ట్ లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి పెట్టాలి.. టీడీఆర్ పైన ప్రతి వారం సమీక్ష జరగాలి.. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలి. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్ కు మరింత ప్రచారం కల్పించాలి.

## గిరిజన సర్పంచుల పోరాటానికి కొత్త సారధి కొర్ర రాంసింగ్ నాయక్‌కు పట్టాభిషేకం



- **బంజారా బిడ్డకు క్యాబినెట్లో చోటు కల్పించాలి - వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్ డిమాండ్**

**హైదరాబాద్ / సోమాజిగూడ/దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో జరిగిన తెలంగాణ గిరిజన సర్పంచ్ సంఘం రాష్ట్ర ఆవిర్భావ సదస్సులో ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ ఆయనను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ ప్రకటించారు. ఈ సందర్భంగా కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన సర్పంచ్ ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, సర్పంచ్ ల గౌరవ వేతనాన్ని రూ.30 వేలకు పెంచాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ లో బంజారా సామాజిక వర్గానికి చెందిన సీనియర్ శాసనసభ్యులలో ఒకరికి మంత్రి పదవి ఇచ్చి గిరిజనులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

## పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటిన చైర్మన్



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి -ఆగస్టు 25, శంకర్‌పల్లి :** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుకవైపు ఉన్న వెంచర్‌లోని పార్కులో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ మొక్కలు నాటారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగరెడ్డి, కౌన్సిలర్లు అశోక్, ప్రశాంత్, గుండా గిరిజ శేఖర్, సమ్మి, మేనేజర్, ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన

### ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25 :** ఇటీవల బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల డబుల్స్‌లో కాంస్య పతకం సాధించిన గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ. ఇద్దరు ప్లేయర్లను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.వి. లక్ష్మి

## శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశం




**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25:** హాజరైన శాసన పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

- హాజరైన ఎస్టి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మీ, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి,
- హాజరైన బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణేష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.
- హాజరైన మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మీ, వాణీ దేవి.
- హాజరైన శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి.




ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపిన చైర్మన్, స్పీకర్ సెక్రటరీలు

**ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ..**

శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్ధిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ చైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నది. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలి. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలి.

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...**

లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలి. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాదించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగు పరచడానికి దోహదపడాలి. మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలి




**శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ...**

శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవి.




# గిరిజన సంస్కృతి.. సంప్రదాయాలను కాపాడుకోవాలి

- **తీజ్ పండుగ మన బంజారా జీవన విధానానికి ప్రతిబింబం.. బంజారా సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు నాయక్**
- **భావితరాలకు ఆచార వ్యవహారాలను అందించాల్సిన బాధ్యత మనందరిదే.. తీజ్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన:** గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బంజారా సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు నాయక్ అన్నారు. గిరిజన సంస్కృతికి ప్రత్యేకమైన వైభవం, విశిష్టత ఉందని.. ఆధునికత పేరుతో తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను మరచిపోకుండా వాటిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తీజ్ పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న హనుమంతు నాయక్ మాట్లాడుతూ.. బంజారా సమాజానికి తీజ్ పండుగ ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ప్రకృతితో మమేకమై, సంప్రదాయాలను పాటిస్తూ, సమాజంలో ఐక్యతను చాటే పండుగగా తీజ్‌కు విశిష్ట స్థానం ఉందన్నారు. బంజారా మహిళలు, యువతులు ఎంతో భక్తిశ్రద్ధలతో తీజ్ పండుగను నిర్వహించడం తరతరాలుగా వస్తున్న సంస్కృతికి నిదర్శనమన్నారు.

**సంస్కృతే మన అస్తిత్వానికి ప్రతీక**

గిరిజన సంస్కృతి కేవలం పండుగలు, ఆచారాలకే పరిమితం కాదని.. అది తమ జీవన విధానానికి, అస్తిత్వానికి ప్రతీక అని హనుమంతు నాయక్ అన్నారు. బంజారా సమాజానికి ప్రత్యేకమైన భాష, వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, నృత్యాలు, పాటలు, పండుగలు, సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఆధునిక కాలంలో మారుతున్న జీవన విధానాల ప్రభావంతో కొన్ని సంప్రదాయాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పెద్దలు తమ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పిల్లలకు వివరించి చెప్పాలని సూచించారు. యువత కూడా తమ మూలాలను తెలుసుకొని బంజారా సంస్కృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**తీజ్.. ఐక్యతకు ప్రతీక**

తీజ్ పండుగ బంజారా సమాజంలో ఆనందాన్ని, ఆధ్యాత్మికతను, సోదరభావాన్ని నింపుతుందని ఆయన అన్నారు. తీజ్ వేడుకల సందర్భంగా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొనడం బంజారా సంస్కృతిలోని ప్రత్యేకతను చాటుతుందన్నారు. తీజ్ పండుగ ద్వారా సమాజంలోని ప్రతి ఒక్కరూ ఒకచోట చేరి పరస్పరం ఆత్మీయంగా పలకరించుకోవడం, పెద్దలను గౌరవించడం, చిన్నలను ఆశీర్వదించడం వంటి విలువలు మరింత బలపడతాయని పేర్కొన్నారు.

**భావితరాలకు వారసత్వంగా అందించాలి**



గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు ఒక విలువైన వారసత్వంగా అందించాల్సిన బాధ్యత ప్రస్తుత తరంపై ఉందని హనుమంతు నాయక్ అన్నారు. పిల్లలు ఆధునిక విద్యతో పాటు తమ మూలాలను కూడా తెలుసుకోవాలని సూచించారు. బంజారా యువత విద్య, ఉద్యోగాలు, వ్యాపారాలు, క్రీడలు, రాజకీయాలు తదితర రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ.. తమ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణను కూడా అంతే ప్రాధాన్యంగా తీసుకోవాలని కోరారు. సమాజ అభివృద్ధితోపాటు సంస్కృతి పరిరక్షణ కూడా కొనసాగినప్పుడే మన అస్తిత్వం మరింత బలపడుతుందని అన్నారు.

**ఐక్యంగా ముందుకు సాగాలి**

బంజారా సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని హనుమంతు నాయక్ పిలుపునిచ్చారు. పండుగలు కేవలం వేడుకలుగా కాకుండా.. సమాజాన్ని ఒక్కతాటిపైకి తీసుకువచ్చే వేదికలుగా నిలవాలని అన్నారు. బంజారా సమాజ సంక్షేమం, విద్యాభివృద్ధి, యువతకు అవకాశాలు, మహిళల సాధికారత వంటి అంశాలపై మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక ప్రగతిలోనూ బంజారా సమాజం ముందుండాలని ఆకాంక్షించారు.

**"మన సంస్కృతిని మనమే కాపాడుకోవాలి"**

తరతరాలుగా పెద్దలు కాపాడుకుంటూ వచ్చిన సంప్రదాయాలను మరింత పదిలంగా భావితరాలకు అందించడమే మన కర్తవ్యమని హనుమంతు నాయక్ అన్నారు. "మన సంస్కృతి మన బలం.. మన సంప్రదాయమే మన అస్తిత్వం.. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు. తీజ్ పండుగ సందర్భంగా బంజారా సమాజంలోని ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని.. కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిండాలని ఆకాంక్షించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం బంజారా సేవాదళ్ నిరంతరం కృషి చేస్తుందని హనుమంతు నాయక్ స్పష్టం చేశారు.

## డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తొలి సమావేశం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన మంగళవారం జరిగింది



**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25:** డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. టిమ్స్‌కు ప్రతి రోజూ సగటున 600 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, వారికి అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నామని డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ మంత్రికి వివరించారు. అలాగే డే కేర్ ప్రొసీజర్లను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్‌లోని ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్‌తో పాటు ఇతర కీలక వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో స్టెరిలైజేషన్ చేయిస్తున్నామని, ఇందుకు సంబంధించిన ప్రక్రియ మరో పూర్తయిన వెంటనే సర్జరీలు ప్రారంభిస్తామని డాక్టర్ నరేంద్ర కుమార్ మంత్రికి వివరించారు. డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌లో డాక్టర్లు, సిబ్బంది నియామకాల కోసం నిమ్స్ సర్వీస్ రూల్స్‌ను అనుసరించడంతో పాటు, నిమ్స్‌లో అమలులో ఉన్న టారిఫ్‌లను టిమ్స్‌లో కూడా అమలు చేయడానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. నిమ్స్ టారిఫ్‌లను అమలు చేయడం ద్వారా హాస్పిటల్ ప్రారంభ దశ నుంచే ఒక సమగ్రమైన టారిఫ్ విధానం అందుబాటు లోకి రావడంతో పాటు, రాష్ట్రంలోని రెండు ప్రముఖ వైద్య సంస్థల మధ్య చార్జీల విధానంలో ఏకరూపత, మెరుగైన ఆర్థిక ప్రణాళికకు అవకాశం కలుగుతుందని ఈసీ అభిప్రాయపడింది. డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను ట్రస్ట్ అండ్ రిటెన్షన్ అకౌంట్ ద్వారా నిర్వహించే విధంగా



అవసరమైన బ్యాంకింగ్ సేవలను సమన్వయం చేయడానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. టిమ్స్‌లో రోగులు, వైద్యులు, సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచే పలు ప్రతిపాదనలకు కూడా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదం



తెలిపింది. హాస్పిటల్ స్టాఫ్, పేషెంట్లకు పార్కింగ్ ఇబ్బందులు లేకుండా మల్టీ లెవల్ కార్ పార్కింగ్, రోగుల సహాయకుల కోసం అదనపు టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మించే ప్రతిపాదనలకు ఈసీ ఆమోదం తెలిపింది. నిమ్స్ తరహాలోనే మర్రిచెన్నారెడ్డి టిమ్స్‌లోనూ పీజీ కాలేజీని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, ఇందుకు అనుగుణంగా పీజీ విద్యార్థుల కోసం హాస్టళ్లు నిర్మించే ప్రతిపాదనకు ఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డాక్టర్ ఎంసీఆర్ టిమ్స్‌ను అత్యాధునిక వైద్య సేవలు అందించే సంస్థగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకురావడం, వైద్య విద్య-పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా తెలిపారు.

# ర్యాగింగ్ అసాంఘిక చర్య-చట్టరీత్యా నేరం



ప్రిన్సిపాల్, డాక్టర్ కె విజయ కుమార్

**ఉప్పల్, ఆగష్టు 25(భవిష్యత్తు ప్రజా పాలన):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సును కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. విజయ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ర్యాగింగ్ అనేది మన సంస్కృతి కాదని, విద్యార్థులు క్రమశిక్షణ, పరస్పర గౌరవం, స్నేహభావంతో మెలగడం ద్వారా ర్యాగింగ్‌ను పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఏదైనా అసౌకర్యం లేదా సమస్య ఎదురైతే కళాశాల అధ్యాపకులను, మహిళా అధ్యాపకులను లేదా సంబంధిత కమిటీలను సంప్రదించాలని సూచించారు. కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, కౌన్సెలింగ్ అండ్ కెరీర్ గైడెన్స్ సెల్, యాంటీ-డ్రగ్ సెల్, యాంటీ ర్యాగింగ్ కమిటీ తదితర కమిటీలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా కంప్లైంట్ బాక్స్‌లో వేయవచ్చని, ఆ ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిశీలించి తగిన పరిష్కారం చూపుతామని వివరించారు. కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డా. తిరుపతయ్య మాట్లాడుతూ, కళాశాలలో ప్రస్తుతం ర్యాగింగ్‌కు సంబంధించిన సమస్యలు లేనప్పటికీ, విద్యార్థులు తెలియకుండానే ర్యాగింగ్ లేదా టీజింగ్ వంటి చర్యల్లో చిక్కుకునే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌లో పాల్గొనడం తీవ్రమైన నేరమని, చట్టపరంగా మరియు విద్యాపరంగా కఠినమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువు, విజ్ఞానార్జన, వ్యక్తిత్వ వికాసం కోసం వినియోగించు కోవాలని,అసాంఘిక కార్యకలా

**వైస్ ప్రిన్సిపాల్ డా. సత్యనారాయణ మాట్లాడుతూ...**
విద్య, విజ్ఞానం జీవితంలో ఎవరూ దోచుకోలేని సంపదలని, విజ్ఞానవంతులైన విద్యార్థులు ర్యాగింగ్, టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ వారి దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నంబర్ 18005991290 ద్వారా వెంటనే సమాచారాన్ని చేరవేయాలని కోరారు
ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డా.రాజశ్రీ, డా. శ్రీనివాస్, డా. చంద్రసాగర్, శ్రీ విశ్వనాథ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, స్రవంతి, ఆర్. స్రవంతి,అనుష, డా.అంజయ్య తదితర అధ్యాపకులు, యాంటీ ర్యాగింగ్ కమిటీ



పాలకు దూరంగా ఉండాలని కోరారు.యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు గీత,విజయకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని, చిన్నచిన్న విషయాల కోసం తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండి, మంచి వ్యక్తులతో స్నేహం చేస్తూ విద్య, విజ్ఞానార్జనపై దృష్టి పెట్టాలని కోరారు.

సభ్యులు, ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు "మేము ర్యాగింగ్‌లో పాల్గొనము, ఇతరులను ర్యాగింగ్ చేయము, అసాంఘిక శక్తులతో స్నేహం చేయము, కళాశాల నియమాలను పాటిస్తూ క్రమశిక్షణతో వ్యవహరిస్తాము" అని ప్రతిజ్ఞ చేశారు.

## శాసన పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశం




**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25:** హాజరైన శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్

- హాజరైన ఎస్టి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మీ, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి,
- హాజరైన బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణేష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.
- హాజరైన మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మీ, వాణీ దేవి.
- హాజరైన శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి.
- ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలిపిన చైర్మన్, స్పీకర్ సెక్రటరీలు

**ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ..**
శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్ధిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ చైర్మన్ సభ్యులపైన ఉన్నది. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల




సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలి. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలి.

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...**
లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలి. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం. సామాజిక న్యాయం, సమానత్వం సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి. మహిళల భద్రత ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

**శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**
శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవి.

# కలెక్టర్‌కు ధర్నా నోటీసు ఇచ్చిన జె.ఏ.సి.ఉద్యోగులు

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** ఈనెల 27న నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న మహా ధర్నాకు సంబం ధించిన నోటీసును మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బావండ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా జాక్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్నాయని, ముఖ్యంగా పీఆర్సీ, పాత పెన్షన్ పునరుద్దరణ, పెండింగ్లో ఉన్న 6 డీఏల మంజూరు, హెల్త్ స్కీమ్ అమలు, పెండింగ్ బిల్లుల మంజూరు, తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనే డిమాండ్ తో ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని విజవయంతం చేయాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు షర్ఫోద్దీన్,



సత్యనారాయణ రెడ్డి, కృష్ణ, వెంకటప్ప, సురేషు, నజీర్, కళ్యాణ్ కృష్ణారావు, బాలరాజ్, మహేష్, రాజు గౌడ్, మహిళా నాయకులు శివ రత్న ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం





- **స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25 :** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసోద లో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు



ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు.

# పామేన భీమ్ భరత్ పిలుపు.. కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలి

- **చేవెళ్ల నియోజకవర్గ సమావేశానికి కీలక నేతల రాక**

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 25, చేవెళ్ల నియోజకవర్గం :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియలో భాగంగా కర్ణాటక శాసనమండలి సభ్యుడు, ఏఐసీసీ కార్యదర్శి శ్రీ పి.వి. మోహన్ పరిశీలకుడిగా ఆగస్టు 26న చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్‌కు రాను న్నారు. మూర్తుజగూడలో రాయల్ లీషా కన్వెన్షన్ పక్కన ఉన్న బాగీచా ఫాంహౌస్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులతో పాటు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి



సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర నిర్వహణ కమిటీ సభ్యుడు శ్రీ ఈ.వి. శ్రీనివాస్ రావు తదితరులు హాజరుకానున్నారు. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రతినిధులు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పామేన భీమ్ భరత్ కోరారు.

# పేదల పెన్నిధి వర్ల రామయ్యకు ఘన సన్మానం



**సికింద్రాబాద్, ఆగస్టు 25 (భవిష్యత్ ప్రజాపాలన న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా వర్ల రామయ్యకు సికింద్రాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి మంగళగిరి వెళ్లిన పార్టీ నాయకులు, కార్యకర్తల బృందం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పెద్దఎత్తున జ్ఞాపిక అందజేసి, శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి**
పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వర్ల రామయ్య చేస్తున్న సేవలను నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. శాసన మండలి సభ్యుడిగా ఆయన ప్రజల గొంతుకగా నిలిచి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, జి.వి. కృష్ణ, గరిగె ప్రవీణ్, జగదీష్ గౌడ్, పిట్ల శంకర్ ముదిరాజ్, వెంకట్ స్వామి, చందర్ ముదిరాజ్, మురళి కృష్ణ, చంద్రమోహన్, సరస్వతి, సుదర్శన్ రెడ్డి,



రాజు, ప్రసాదరావు, పుప్పాల విజయకుమార్, నాయుడు, రాపోలు సురేష్, రాహుల్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై సమరం.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- **ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్ నేత మన్నే గోవర్ధన్‌రెడ్డి పర్యటన**

**హైదరాబాద్:** ఖైరతాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన "సమస్యలపై సమరం" కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ మన్నే గోవర్ధన్‌రెడ్డి మంగళవారం ఖైరతాబాద్ డివిజన్‌లోని బీజేఆర్ నగర్, మహాభారత్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేఆర్ నగర్‌లో కలుషిత నీరు, వీధి దీపాల సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా,వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే బీజేఆర్ నగర్‌లో ప్రజలకు ఇబ్బందిగా మారిన ట్రాన్స్‌ఫార్మర్ సమస్యపై విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ, ఏఈ అధికారులకు లేఖ ద్వారా వివరించారు. సమస్య పరిష్కారం కోసం ప్రతిరోజూ అధికారులతో సంప్రదిస్తూ గోవర్ధన్‌రెడ్డి ఫాలోఅప్ చేశారు. దీంతో అధికారులు స్పందించి మంగళవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేవలం తెలుసుకోవడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం అధికారులపై నిరంతరం ఒత్తిడి తీసుకువచ్చి ఫలితం సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్జెల ఆనంద్, శామ్‌గౌడ్, శ్రీనివాస్, అశోక్, అంజన్‌కుమార్, అబ్బాస్, కన్నా యాదవ్, ఉస్మాన్, శేఖర్, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# కరాటేలో మృతిక మెరుపులు.. రెండు పతకాలతో ఛాంపియన్!

- **అంతర్జాతీయ వేదికపై అదరగొట్టిన 10 ఏళ్ల చిన్నారి.. రజతం, కాంస్యంతో సత్తా చాటిన హైదరాబాద్ విద్యార్థిని**
- **శివమొగ్గలో జరిగిన ఏడో అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రతిభ.. చిన్నారి విజయంపై కుటుంబసభ్యులు, పాఠశాల యాజమాన్యం హర్షం**

**రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** చిన్న వయసులోనే కరాటేలో సత్తా చాటుతూ అంతర్జాతీయ వేదికపై హైదరాబాద్ పేరు మార్మోగేలా చేసింది పది సంవత్సరాల చిన్నారి లింగాల మృతిక. కఠోర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో పోటీపడి ఏకంగా రెండు విభాగాల్లో పతకాలు సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. చిన్నారి ప్రతిభను చూసి కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు, కోచ్, స్నేహితులు అభినందనలతో ముంచెత్తారు. కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 22, 23 తేదీల్లో ఏడో అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా జరిగాయి. దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొన్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో హైదరాబాద్ బడంగ్‌పేట్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని లింగాల మృతిక తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించింది.



**రెండు విభాగాలు.. రెండు పతకాలు**

మృతిక కరాటే పోటీల్లో రెండు విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచింది. తన ప్రత్యర్థులకు దీటుగా పోటీపడి ఒక విభాగంలో రజత పతకం, మరో విభాగంలో కాంస్య పతకం సాధించింది. రెండు పతకాలు కైవసం చేసుకుని ఛాంపియన్‌గా నిలవడం ద్వారా తన ప్రతిభను మరోసారి నిరూపించింది. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. క్రీడలపై ఆసక్తితో పాటు నిరంతర సాధన ఉంటే చిన్నారులు ఏ స్థాయిలోనైనా రాణించగలరనడానికి మృతిక విజయం నిదర్శనమని పేర్కొన్నారు.

**కోచ్ లక్ష్మీకాంత్‌కు తల్లిదండ్రుల కృతజ్ఞతలు**

మృతిక ఈ స్థాయికి చేరుకోవడంలో కరాటే కోచ్ లక్ష్మీకాంత్ అందించిన శిక్షణ, మార్గదర్శకత్వం ఎంతో కీలకమని ఆమె తల్లిదండ్రులు లింగాల రాజేంద్రప్రసాద్, లింగాల స్రవంతి తెలిపారు. కఠినమైన సాధనతో పాటు పోటీల్లో ఎలా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలో కోచ్ లక్ష్మీకాంత్ అందించిన శిక్షణ మృతికకు ఎంతో ఉపయోగ పడిందన్నారు. రెండు పతకాలు సాధించేలా విశేషంగా కృషి చేసిన కోచ్ లక్ష్మీకాంత్‌కు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**క్రీడలను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు**

విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్, బడంగ్‌పేట్ యాజమాన్యానికి మృతిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. మృతిక విజయం పాఠశాలకు కూడా గర్వకారణమని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**కుటుంబంలో ఆనందోత్సాహాలు**

మృతిక అంతర్జాతీయ కరాటే పోటీల్లో రెండు పతకాలు సాధించడంతో కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఆమె తల్లిదండ్రులు లింగాల రాజేంద్రప్రసాద్, లింగాల స్రవంతి, అక్క మృతిలిక మృతికను హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే మృతిక తాత సత్యనారాయణ, అమ్మమ్మ సత్యమ్మ, మామ సంతోష్‌కుమార్, అత్త రజిని, అఖిల్‌కుమార్ తదితరులు చిన్నారి విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

**మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్ష**

పది సంవత్సరాల వయసులోనే అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రెండు పతకాలు సాధించిన మృతిక భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కుటుంబసభ్యులు ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరింత కఠినంగా సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, హైదరాబాద్‌కు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరుకున్నారు. చిన్నారి మృతిక సాధించిన విజయం కేవలం రెండు పతకాలకే పరిమితం కాకుండా.. భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడా వేదికపై మరింత ఉన్నతంగా రాణించేందుకు తొలి మెట్టుగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# అర్హత ఉన్న ప్రతి ఓటును కాపాడాలి

- **అనామలీస్ నోటీసులు వచ్చిన ఓటర్లకు తగిన పత్రాలతో సమాధానం ఇప్పించాలి**
- **ఫారం-6, 7, 8పై బీఎల్‌ఏలకు పూర్తి అవగాహన ఉండాలి**
- **ఎస్ఐఆర్ రెండో దశపై బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లకు విస్తృత అవగాహన సమావేశం**
- **సమర్థంగా పనిచేసిన బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లను అభినందించిన కసిరెడ్డి నారాయణరెడ్డి**

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన :** ఓటర్ల జాబితాలో అర్హత ఉన్న ప్రతి ఓటును కాపాడేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు పూర్తి బాధ్యతతో, అప్రమత్తంగా పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ రెండో దశలో భాగంగా ఓటర్లకు అనామలీస్ నోటీసులు వస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా, నోటీసుల్లో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా అవసరమైన పత్రాలను సమర్పించేలా ఓటర్లకు సహకరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా ప్రతి బీఎల్ఏ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వెల్దండ మండలంలోని తోడేటి చెన్నారెడ్డి టీసీఆర్ గార్డెన్‌లో ఎస్ఐఆర్ రెండో దశపై నియోజకవర్గ స్థాయి బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లతో విస్తృత స్థాయి అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రాచాల సిద్దేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌ఏల బాధ్యతలు, ఓటర్లకు వచ్చే నోటీసులకు స్పందించే విధానం, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల సవరణ, ఓట్ల తొలగింపుపై అభ్యంతరాలు వంటి అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

**ఓటు హక్కును కాపాడేందుకు అప్రమత్తంగా పనిచేయాలి**

ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా వివిధ కారణాలతో ఓటర్లకు అనామలీస్ నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నందున బీఎల్‌ఏలు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు ఇచ్చే నోటీసులను ఓటర్లు సకాలంలో పరిశీలించేలా చూడాలని, నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకునేలా వారికి సహకరించాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేస్తూ, అవసరమైన సందర్భాల్లో అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని బీఎల్‌ఏలకు సూచించారు. "ఒక్క ఓటు చిన్నది కాదు.. ఒక్కో ఓటు ప్రజాస్వామ్యానికి పునాది. అర్హత ఉన్న ప్రతి ఓటును కాపాడేందుకు చివరి వరకు అప్రమత్తంగా పనిచేయాలి" అని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

**కల్వకుర్తిలో వేలాది ఓట్లపై ప్రత్యేక దృష్టి**

కల్వకుర్తి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటికే ఏఎస్‌డీడీ కింద 28,465 ఓట్లు తొలగించారని, డిజిటలైజేషన్ పూర్తయిన 2,16,890 ఓట్లలో నుంచి మరో సుమారు 65 వేల మంది ఓటర్లను వివిధ కారణాలు చూపిస్తూ తొలగించే ప్రయత్నం జరుగుతోందని కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరుగుతోందని తమకు సమాచారం అందుతోందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఎల్‌ఏలు మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ పరిధిలోని ప్రతి ఓటరును సంప్రదించి, ఓటర్ల జాబితాలో వారి పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించాలని సూచించారు. "ఓటర్ల జాబితా కేవలం పేర్ల సమాహారం కాదు.. అది ప్రజల ప్రజాస్వామ్య హక్కులకు అద్దం. జాబితాలో ప్రతి అర్హుడి పేరు ఉండేలా చూడాలి.. ప్రతి అనర్హతను నిబంధనల ప్రకారం పరిశీలించాలి" అని ఆయన అన్నారు.



**బీఎల్‌ఏల పనితీరుకు ఎమ్మెల్యే ప్రశంసలు**

ఎస్ఐఆర్ ప్రక్రియలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలు, నాయకులు ఓటర్ల పక్షాన నిలబడి మెజారిటీ ఓట్లను కాపాడేందుకు విశేషంగా కృషి చేశారని ఎమ్మెల్యే అభినందించారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో నియోజకవర్గాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు బీఎల్‌ఏలు చేసిన కృషి అభినందనీయమన్నారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఓటర్ల వివరాలను పరిశీలించారని, ప్రతి ఓటరును సంప్రదిస్తూ అవసరమైన చర్యలు తీసుకున్నారని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసిన బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ఐఆర్ రెండో దశలో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని, ఓటర్లకు వచ్చే ప్రతి నోటీసును సీరియస్‌గా తీసుకుని వారికి తగిన మార్గదర్శకత్వం అందించాలని కోరారు.

**ఫారం-6తో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు**

18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటును జాబితాలో చేర్చేందుకు ఫారం-6ను వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాలు, వార్డుల్లో కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను గుర్తించి, వారికి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఓటర్ల జాబితాలో అనర్హత లేదా తొలగింపునకు సంబంధించిన అంశాలపై ఫారం--7, పేరు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నప్పుడు వాటిని సరిచేసుకునేందుకు ఫారం-8ను వినియోగించే విధంగా ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. బీఎల్‌ఏలు ఈ మూడు ఫారాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటమే కాకుండా, ఓటర్లకు కూడా వాటి వినియోగంపై సరైన సమాచారం అందించాలని అన్నారు.

**27న గ్రామసభలకు పూర్తి సమాచారంతో హాజరు**

ఈ నెల 27వ తేదీన ప్రతి గ్రామపంచాయతీ, వార్డుల్లో నిర్వహించనున్న గ్రామసభలకు బీఎల్‌ఏలు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సమావేశంలో సూచించారు. అధికారులు, బీఎల్‌ఓలు నిర్వహించే గ్రామసభల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన బీఎల్‌ఏలు, ముఖ్య నాయకులు సమన్వయంతో పాల్గొని ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ఓటర్ల వివరాలను పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే గుర్తించాలని, అర్హత ఉన్న ఓటు తొలగింపునకు అవకాశం ఉన్న సందర్భాల్లో నిబంధనల ప్రకారం అవసరమైన అభ్యంతరాలు, పత్రాలు సమర్పించాలని సూచించారు. "గ్రామసభల్లో కేవలం హాజరు కావడం కాదు.. ఓటర్ల పక్షాన నిలబడి వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేయాలి. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటు కూడా అకారణంగా తొలగిపోకుండా చూడాలి" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**ఓటర్లను చైతన్యపరిచే బాధ్యత బీఎల్‌ఏలదే**

ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సరైన అవగాహన కల్పించడం కూడా బీఎల్‌ఏల బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.



నోటీసులు వచ్చిన ఓటర్లు ఆందోళన చెందకుండా, నిబంధనల ప్రకారం సమాధానం ఇచ్చేలా వారికి సహకరించాలని సూచించారు. ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

**పార్టీ సంస్థాగత బలోపేతంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ**

నియోజకవర్గంలోని ప్రతి బీఎల్ఏ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో సమన్వయంతో పనిచేసి ఓటర్లకు అండగా నిలవాలని అన్నారు. "ఓటరును పరిరక్షించడం అంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం. ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించడం అంటే ప్రజల హక్కులను కాపాడటం" అనే సందేశంతో సమావేశం కొనసాగింది.

**బీఎల్‌ఏలకు పలు సూచనలు**

సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రాచాల సిద్దేశ్వర్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్లు బీఎల్‌ఏలకు పలు సూచనలు, సలహాలు అందించారు. బూత్‌ల వారీగా ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, ఎస్ఐఆర్ రెండో దశలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పనిచేయాలని సూచించారు. ఓటర్లకు నోటీసులు వచ్చినప్పుడు వారి వివరాలను పరిశీలించి, అవసరమైన పత్రాలను సమర్పించే విషయంలో సహకరించాలని, కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఇప్పటికే ఉన్న ఓటర్ల వివరాల్లో తప్పులను సరిచేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.

**పెద్ద సంఖ్యలో నాయకులు, బీఎల్‌ఏల హాజరు**

ఈ సమావేశంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈయాట నరసింహ ముదిరాజ్, డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి, కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, వెల్దండ మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్, మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కడ్తాల మండల పార్టీ అధ్యక్షులు శంకర్, కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, ఆమనగల్ టౌన్ అధ్యక్షులు అవ్వారి శివలింగం, డీసీసీ ప్రధాన కార్యదర్శి మోత్య నాయక్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పార్వతి రెడ్డి, సంజీవ్ యాదవ్, ఎస్టీ సెల్ నాయకులు శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేగురి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాములు, మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, సేవాదళ్ మండల అధ్యక్షులు పుల్లయ్య, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి దశరథం తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి ముఖ్య నాయకులు, బీఎల్‌ఏలు, సూపర్‌వైజర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఎస్ఐఆర్ రెండో దశపై సమగ్రంగా చర్చించారు. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హత ఉన్న ప్రతి ఓటును పరిరక్షించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

# నాచారంలో 46 లక్షల అభివృద్ధి పనులకు



**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం**

**ఉప్పల్,ఆగష్టు 25(భవిష్యత్ ప్రజాపాలన):** నాచారం డివిజన్‌లో మొత్తం రూ.46 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. నాచారం డివిజన్ రామ్‌రెడ్డి నగర్‌లో గోల్డ్‌మ్యాన్ భద్రయ్య వీధితో పాటు ఇతర వీధుల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా నాచారంలోని ఎంతో పురాతనమైన చిన్న స్కూల్ భవనం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరడంతో, అప్పటి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చొరవతో ఆ భవనాన్ని కూల్చివేయడం జరిగింది. అప్పటి నుంచి ఖాళీగా ఉన్న ఈ స్థలంలో నూతన భవనం నిర్మించాలని పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులను కోరడం జరిగింది. ఎట్టకేలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.16 లక్షలు మంజూరయ్యాయి. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్,రామారావు, నాచారం మరియు హెచ్ఎంటీ నగర్ డివిజన్‌ల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలురామ్‌రెడ్డి నగర్ కాలనీవాసులు, నాచారం గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో 1200 మొక్కలు నాటిన టంగుటూరు



- **సర్పంచ్ హరిత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమం**



**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి - ఆగస్టు 25, టంగుటూరు, చేవెళ్ల నియోజకవర్గం :** శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా టంగుటూరు నుంచి ఈర్లపల్లి రోడ్డు వరకు 1200 మొక్కలు నాటారు. సర్పంచ్ హరిత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షిస్తూ వాటి పెరుగుదలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందడ అంతయ్య, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా





**హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 :** తెలంగాణ రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి - హైదరాబాద్‌లో, నగర కార్యాలయం, హైదరాబాద్‌లో, నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకులి హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా హిమాయత్ నగర్ గౌడ హాస్టల్ లో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించాము. రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు భరత్ గౌడ్, సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి సిరిమల్లె ప్రేమ్ కుమార్ తోలుపునూరి రమేష్ గౌడ్ అనేక మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం, సామాజిక సమానత్వం కోసం ఆయన అందించిన స్ఫూర్తి చిరస్మరణీయం. కుల, మత, వర్గాలకు అతీతంగా బౌజనులతో కలిసి అన్ని కులాల వారిని ఏకం చేసి గోల్కొండ పైకి యుద్ధానికి వెళ్లిన వీరుడు పాపన్న. ఆయన ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం. పాపన్న చూపిన బాటలో నడుద్దాం. ఆయన కల తెలంగాణను నిర్మిద్దాం. బౌజన నాయకులు, సిరిమల్లె ప్రేమ్ కుమార్.



# యాదాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్షుడుగా ఆయాజ్


- నూతన బాధ్యతలతో మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా



**గుండాల ఆగస్టు 25 యాదాద్రి జిల్లా భవిషత్ ప్రజా పాలన :** యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా గంగాపురం గ్రామానికి చెందిన ఆయాజ్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయాజ్ తెలిపారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా తనను నియమించిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీలకు ఆయాజ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని పేర్కొన్నారు, జిల్లాలోని మైనార్టీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తానని ఆయాజ్ తెలిపారు. మైనార్టీల విద్య, ఉపాధి, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. గంగాపురం గ్రామానికి చెందిన ఆయాజ్‌కు జిల్లా స్థాయిలో కీలక బాధ్యత దక్కడంతో గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలో ఆయాజ్ విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# కూకట్‌పల్లిలో రోడ్డు ప్రమాదం..

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్




- వివేకానంద కాలనీ నుంచి ఆల్విన్ కాలనీ రామాలయం మార్గంలో ఘటన.. బైక్ రాంగ్ రూట్‌లో రావడంతో ప్రమాదం



**కూకట్‌పల్లి ప్రతినిధి: జర్నలిస్ట్ శివ, భవిష్యత్ ప్రజా పాలన, కూకట్‌పల్లి:** హైదరాబాద్ కూకట్‌పల్లి




పరిధిలోని వివేకానంద కాలనీ నుంచి ఆల్విన్ కాలనీ రామాలయం వైపు వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాంగ్ రూట్‌లో వచ్చినట్లు తెలుస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదం ధాటికి బైక్‌పై ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ముఖ్యంగా తల, ముఖం ప్రాంతంలో గాయాలు కావడంతో రక్తస్రావం జరిగినట్లు ఘటనకు సంబంధించిన దృశ్యాలను బట్టి తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని గాయపడిన వ్యక్తికి సహాయం అందించారు. స్థానికుల సమాచారం ప్రకారం రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ రాంగ్ రూట్‌లో రావడంతో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నట్లు తెలుస్తోంది. బైక్ బస్సును ఢీకొన్న సమయంలో బైక్‌పై ఉన్న వ్యక్తి అదుపుతప్పి కిందపడటంతో గాయాలైనట్లు సమాచారం. అయితే ప్రమాదానికి సంబంధించి పూర్తి కారణాలు, బైక్ ఏ దిశ నుంచి వచ్చిందనే వివరాలను పోలీసులు దర్యాప్తు అనంతరం నిర్ధారించాల్సి ఉంది. ప్రమాదం కారణంగా కొద్దిసేపు రహదారిపై ఆందోళనకర పరిస్థితి నెలకొంది. సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బాధితుడిని రోడ్డుపై నుంచి పక్కకు తీసుకెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. బాధితుడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

**రాంగ్ రూట్‌పై ఆందోళన**

ఈ ఘటన నేపథ్యంలో రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రద్దీగా ఉండే కూకట్‌పల్లి ప్రాంతంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఎదురుగా వచ్చే వాహనాలను గమనించకుండా రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించాలని స్థానికులు సూచిస్తున్నారు. రాంగ్ రూట్‌లో వాహనాలు వెళ్లకుండా సంబంధిత అధికారులు మరింత కఠినంగా పర్యవేక్షించాలని కోరుతున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, బాధితుడి పరిస్థితి, ఘటనపై పోలీసులు నమోదు చేసే కేసు తదితర వివరాలు తెలియాల్సి ఉంది.

# నెల్లుట్లలో ఘనంగా వనమహోత్సవం



- మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదీ
- గ్రామాభివృద్ధే ధ్యేయం.. హరిత గ్రామమే లక్ష్యం: సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

**నెల్లుట్ల, ఆగస్టు 25 (భవిషత్ ప్రజాపాలన ):** గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్న మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా నెల్లుట్ల గ్రామంలో 'వనమహోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ గ్రామ పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటారు. గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "ప్రతి మొక్క ఒక ఊపిరి.. ప్రతి చెట్టు ఒక భవిష్యత్" అనే నినాదంతో మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి, జలవనరుల పరిరక్షణకు మొక్కలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. జామ, కానుగ, తులసి తదితర మొక్కలను నాటారు. నాటిన మొక్కలను నిరంతరం సంరక్షించాలని గ్రామస్థులకు సూచించారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, ఉపసర్పంచ్, వీవీసీ చైర్‌పర్సన్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రధనలో మెగా వైద్య, రక్తదాన శిబిరం విజయవంతం



- 450 మందికి పైగా ఉచిత వైద్య సేవలు.. 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం
- గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం
- లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన, కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి:** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో లయన్ కొత్త శంకరయ్య స్మారకార్థం చంద్రధన గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య, రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. 450 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య పరీక్షలు, వైద్య సలహాలను వినియోగించుకోగా, 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. "ఆరోగ్యం అందరికీ అందాలి.. అవసరంలో ఉన్నవారికి రక్తం అందాలి.. సేవా కార్యక్రమాలే సమాజానికి నిజమైన బలం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

**ఘనంగా ప్రారంభమైన వైద్య శిబిరం**

చంద్రధన గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని పీడీజీ లయన్ జూలూరి రమేష్‌బాబు, రీజియన్ చైర్మన్ లయన్ ప్రశాంత్‌రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ రాంరెడ్డి, చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ, ఉప సర్పంచ్ రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు తగిన వైద్య సలహాలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

**వివిధ రకాల వైద్య పరీక్షలు**

లయన్ డాక్టర్ వి. దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం శిబిరంలో ప్రజలకు వైద్య సేవలు అందించింది. డాక్టర్ లయన్ కృష్ణ, డాక్టర్ లయన్ మహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ లయన్ శ్రీనివాస్ తదితర వైద్యులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు అందించారు. శిబిరంలో ప్రధానంగా మధుమేహం, కంటి పరీక్షలు, రక్తపోటు, ఈఎన్‌టీ పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన సమస్యలను కూడా వైద్యులు పరిశీలించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి తగిన సూచనలు చేస్తూ, అవసరమైన సందర్భాల్లో తదుపరి వైద్య చికిత్స పొందాల్సిన అవసరాన్ని వివరించారు. ఈఎన్‌టీ




వైద్య నిపుణులుగా లయన్ డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి సేవలందించగా, లయన్ డాక్టర్ వెంకటస్వామి కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్ సంపత్‌కుమార్, లయన్ శ్రీనివాస్‌రెడ్డి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఒక్కొక్కరిని పరీక్షిస్తూ ఆరోగ్య పరిస్థితిపై వివరాలను తెలియజేశారు.

**450 మందికి పైగా వైద్య సేవలు**

వైద్య శిబిరం చైర్మన్ లయన్ ఓంకారం, కో–చైర్మన్ లయన్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాన్ని గ్రామస్థులు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. 450 మందికి పైగా ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంవల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని



గ్రామస్థులు తెలిపారు. ఖరీదైన వైద్య పరీక్షలను చేయించుకునే స్తోమత లేని వారికి ఒకే చోట వివిధ రకాల పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడం పట్ల లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజలకు అందించే వైద్య సేవలే నిజమైన సేవా స్ఫూర్తికి నిదర్శనం. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలి" అని గ్రామస్థులు పేర్కొన్నారు.

**30 మంది స్వచ్ఛంద రక్తదానం**

వైద్య శిబిరంతో పాటు రక్తదాన శిబిరాన్ని కూడా నిర్వహించారు. లయన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన కార్యక్రమానికి యువతతో పాటు పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. మొత్తం 30 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలను నిర్వాహకులు అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేక మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడూ క్రమం తప్పకుండా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**సేవా కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారం**

ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్, జిల్లా చైర్మన్లు లయన్ జూలూరి రమేష్, లయన్ సునంద అంజయ్య, రీజియన్ సెక్రటరీ లయన్ సతీష్, లయన్ కె. రామ్‌రెడ్డి, లయన్ ఎం. రాంరెడ్డి, లయన్ బండేలా రామచంద్రరెడ్డి, లయన్ గోవర్ధన్‌రెడ్డి, విష్ణువాస్‌రెడ్డి, గుజ్జరి నర్సింహ, కర్నాటి కొండల్‌రెడ్డి, పాండు రెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, పీఆర్వో లయన్ పాషా తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లయన్స్ క్లబ్ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారికి క్రమపద్ధతిలో సేవలు అందేలా సహకరించారు.

**ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సహకారం**

శిబిరం విజయవంతం కావడంలో గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు కూడా కీలక పాత్ర పోషించారు. వార్డు సభ్యులు అంకుష్, అజయ్, పార్వతమ్మ, వెంకటేష్, బాలరాజు, కిట్టు, మహేష్, భారతమ్మ,సత్తయ్య, శివకళ,అయ్యన్న, అలివేల, చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, రాములు పాల్గొని సహకరిం చారు. రిపోర్టర్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచులు రాములు, గంజి శ్రీను,మంఖాల్ యాదయ్య,నిదురం యాదయ్య, చెన్నయ్య, జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించారు.

**సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం**


చంద్రధన గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య, రక్తదాన శిబిరం ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంతో పాటు రక్తదానంపై అవగాహన కల్పించిందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్‌లో కూడా గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ కృషి చేస్తుందని తెలిపారు.

# అగర్తలా మున్సిపల్ ఉద్యోగులకు యూడీఆర్‌టీఐ శిక్షణ విజయవంతం



**భవిష్యత్తు ప్రజాపాలన/ హిమాయత్ నగర్ :** హైదరాబాద్‌కు చెందిన అర్బన్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (యూడిఆర్టీఐ) త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు "ఉద్యోగుల సామర్థ్య వికాసం–నైపుణ్యాభివృద్ధి వ్యూహాలు" అంశంపై ప్రతిష్ఠాత్మక శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూడీఆర్‌టీఐ వ్యవస్థాపక సంచాలకుడు ప్రొఫెసర్ నర్సింగ్‌రావు ప్యారసాని మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఎం.సీహెచ్.ఆర్.డి, ఏఎస్‌సీఐ, ఈఎస్‌సీఐ వంటి జాతీయ స్థాయి శిక్షణా సంస్థల పరంపరలో యూడీఆర్‌టీఐ కూడా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. అగర్తలా మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు శిక్షణ అందించే బాధ్యతను త్రిపుర ప్రభుత్వం అప్పగించడం హైదరాబాద్ ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో మరింత పెంచిందని తెలిపారు. ఈ నెల 19న యూడీఆర్‌టీఐ బృందం అగర్తల చేరుకుని, ఇంజినీర్–ఇన్–చీఫ్ (రిటైర్డ్) అజ్మీరా కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ప్యారసాని సాయికిరణ్తో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన విధానాలు, సేవల అమలు తీరును ప్రత్యక్షంగా అధ్యయనం చేసి కీలక ప్రాంతాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ నెల 21న నిర్వహించిన పూర్తి దిన శిక్షణా కార్యక్రమాన్ని ఐఏఎస్ అధికారి సాజు వహీద్ ప్రారంభించారు. మున్సిపల్ ఉద్యోగుల్లో సేవాభావం, పనితీరు, ఆదాయ వృద్ధి, సమర్థవంతమైన సేవల అందజేతకు ఇటువంటి శిక్షణలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన యూడీఆర్‌టీఐ శిక్షణా విధానాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని అగర్తలా మున్సిపల్ కమిషనర్ ప్రశంసించినట్లు వెల్లడించారు.

# జ్ఞానజ్యోతిని వెలిగించిన కరుణామూర్తి ప్రకాశ్ మణి దాది




మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని

**సికింద్రాబాద్, ఆగస్టు 25 (భవిషత్ ప్రజాపాలన న్యూస్ ):** లక్షలాది మంది జీవితాల్లో జ్ఞానదీపాన్ని వెలిగించిన కరుణామూర్తి ప్రకాశ్ మణి దాది సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రకాశ్ మణి దాది స్మృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని వెస్ట్ మారేడ్‌పల్లిలోని బ్రహ్మకుమారీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జి మంజు, ఎమ్మెల్యే చేతికి రాఖీ కట్టి, స్వీట్ తినిపించారు. తలసాని మాట్లాడుతూ ప్రకాశ్ మణి దాది ప్రపంచ నలుమూలలా శాంతి, ప్రేమ, ఆధ్యాత్మిక కాంతిని పంచుతూ ఎంతోమందికి మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రకాశ్ మణి దాది స్మృతి దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. శిబిరాల్లో సేకరించిన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ గండయ్య, సత్యనారాయణ, రంజన్ తదితరులు పాల్గొన్నారు.



# మరిపడిగలో ఘనంగా వనమహోత్సవం



- మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి
- గ్రామాభివృద్ధితోపాటు హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

సర్పంచ్ గూడెపు కుమార్

**మరిపడిగ, ఆగస్టు 25 (భవిష్యత్ ప్రజాపాలన):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరిపడిగ



గ్రామంలో మంగళవారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గూడెపు కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పరిధిలో జామ, కానుగ, తులసి తదితర మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. "ప్రతి మొక్క ఒక ఊపిరి.. ప్రతి చెట్టు ఒక భవిష్యత్" అన్న భావనతో మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపుతో స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడటంతోపాటు భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. మరిపడిగను హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షించాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ సొప్పరి సోమయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అనంతుల శేఖర్, బోయిని బక్కయ్య,రైతులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 'మిలాద్ ఉన్ నబీ' పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి

## ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

**హైదరాబాద్ భవిష్యత్ ప్రజా పాలన సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మొకిరాల ఉద్రాసీన్ ఆగస్టు 25 :** మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకునే ఈ పవిత్ర దినం ముస్లింలకు ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రవక్త మహ్మద్ బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం, ధర్మబద్ధమైన జీవన విధానం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన సందేశాలు ప్రపంచ శాంతి, సామరస్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రజాపాలనలో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. మిలాద్ ఉన్ నబీ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు



## తొలి ఇన్నింగ్స్‌లో 503/9 వద్ద డిక్లేర్డ్
## ముగిసిన మూడో రోజు ఆట..

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. బ్యాటింగ్ తరహాలోనే బౌలింగ్‌లోనూ సత్తా చాటింది. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 83.4 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. క్రీజులో లాహిరు కుమార(8 బ్యాటింగ్)తో పాటు సోనాల్ దినుషా(85 బ్యాటింగ్) ఉన్నాడు. పసిందు సూర్యబండార(133 బంతుల్లో 9 ఫోర్లతో 80) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/47), మానవ్ సుతార్(3/83) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. శ్రీలంక ఇంకా 238 పరుగుల వెనుకంజలో ఉంది. నాలుగో రోజు ఆటలో వీలైనంత త్వరగా శ్రీలంకను ఆలౌట్ చేసి భారత్ బ్యాటింగ్‌కు దిగే అవకాశం ఉంది. ఒక సెషన్ పాటు బ్యాటింగ్ చేసి 300 ప్లస్ లక్ష్యాన్ని శ్రీలంక ముందు ఉంచి విజయం కోసం ప్రయత్నించనుంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 503/9 స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. 8/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన శ్రీలంకకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. కామిల్ మిషారా(19)ను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. కామిందు మెండీస్‌తో కలిసి పసిందు సూర్య బండార ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో అతను 76 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 87 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. కామిందు మెండీస్(32)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 130/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. ఈ సమయంలో వర్షం అంతరాయం కలిగించడంతో రెండో సెషన్ ఆలస్యంగా ప్రారంభమైంది. సెకండ్ సెషన్ ఆరంభంలోనే ధనంజయ డిసిల్వా(8)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 137 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో సోనాల్ దినుషాతో కలిసి పసిందు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. సెంచరీ దిశగా సాగిన పసిందును జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లా(0)ను సిరాజ్ డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. కేశర నువాంతతో కలిసి సోనాల్ దినుషా పోరాడాడు. తొలి టెస్ట్ ఫామ్‌ను కొనసాగిస్తూ.. 82 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో శ్రీలంక 216/7 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ ఆచితూచి ఆడింది. 57 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని మానవ్ సుతార్ విడదీసాడు. ఈ వికెట్‌తో 20 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. లాహిరు కుమారా ఆచితూచి ఆడగా.. సొనాల్ దినుషా తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. మరో వికెట్ పడకుండా ఈ ఇద్దరూ జాగ్రత్త పడటంతో శ్రీలంక 265/8 స్కోర్ వద్ద మూడో రోజు ఆటను ముగించింది.

# చరిత్ర సృష్టించిన ధ్రువ్ జురెల్..



టీమిండియా యువ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో విదేశీ గడ్డపై ఏడు అంత కంటే తక్కువ స్థానంలో ఆడి అత్యధిక పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా శ్రీలంక గడ్డపై ఏడో స్థానంలో వచ్చి సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా కూడా గుర్తింపు పొందాడు. కొలంబో వేదికగా శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ధ్రువ్ జురెల్ (177 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115 నాటౌట్) అజేయ శతకంతో రాణించిన సంగతి తెలిసిందే. ఈ సెంచరీతో ధ్రువ్ జురెల్ తన పేరిట పలు రికార్డ్‌లను లిఖించుకున్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే విదేశాల్లో జరిగిన టెస్ట్‌ల్లో ఏడు లేదా అంతకంటే తక్కువ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సెంచరీ బాదిన మూడో భారత బ్యాటర్ ధ్రువ్ జురెల్. అతని కంటే ముందు రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి ఈ ఫీట్ సాధించారు. 2024లో ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 8వ స్థానంలో బ్యాటింగ్ చేసిన నితీష్ కుమార్ రెడ్డి 114 పరుగులు చేశాడు. 2022లో ఇంగ్లండ్‌తో జరిగిన బర్మింగ్‌హామ్ టెస్ట్‌లో ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసిన రవీంద్ర జడేజా 104 పరుగులు చేశాడు. తాజాగా ధ్రువ్ జురెల్ 115 పరుగులతో అజేయంగా నిలిచి ఈ ఇద్దర్ని వెనక్కి నెట్టి ఏడు లేదా అంతకంటే తక్కువ స్థానాల్లో బ్యాటింగ్ చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన 9వ బ్యాటర్‌గా జురెల్ నిలిచాడు. ఈ జాబితాలో రిషభ్ పంత్(159) అగ్రస్థానంలో ఉన్నాడు. శ్రీలంకతో టెస్ట్‌ల్లో సెంచరీ బాదిన నాలుగో భారత వికెట్ కీపర్ కమ్, ఏడో బ్యాటర్‌గా కూడా ధ్రువ్ జురెల్ నిలిచాడు. అతని కంటే ముందు శ్రీలంకపై కపిల్ దేవ్, ధోనీ, రవీంద్ర జడేజా ఈ ఫీట్ సాధించారు. అయితే శ్రీలంక గడ్డపై సెంచరీబాదిన తొలి నెంబర్ 7 భారత బ్యాటర్‌గా ధ్రువ్ జురెల్ గుర్తింపు పొందాడు.



# శ్రీలంక బ్యాటర్‌పై ఐసీసీ చర్యలు..

శ్రీలంక బ్యాటర్ ప్రభాత్ జయసూర్యపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) చర్యలు తీసుకుంది. భారత్‌తో కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో ప్రభాత్ జయసూర్య..ఐసీసీ నియమావళిని ఉల్లంఘించాడనే కారణంతో ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించడంతో పాటు మందలించింది. రెండో రోజు ఆటలో మానవ్ సుతార్ బౌలింగ్‌లో ఔటైన ప్రభాత్ జయసూర్య.. మైదానం వీడే సమయంలో బౌండరీ లైన్‌ను బ్యాట్‌తో కొట్టాడు. ఈ చర్య ఐసీసీ ఆర్టికల్ 2.2 క్రికెట్ పరికరాలు, దుస్తులు, మైదాన సామగ్రిని ధ్వంసం చేయడం కిందికి వస్తుంది. దాంతో అతను ఐసీసీ లెవెల్ 1 రూల్‌ను ఉల్లంఘించినట్లు తేలింది. ప్రభాత్ జయసూర్య తన తప్పిదాన్ని, విధించిన శిక్షను అంగీకరించాడు. దాంతో ఈ వ్యవహారానికి సంబంధించి తదుపరి విచారణ అవసరం లేదని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 503/9 భారీ స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. ధ్రువ్ జురెల్(177 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 115 నాటౌట్), దేవదత్ పడిక్కల్(193 బంతుల్లో 12 ఫోర్లతో 117) సెంచరీలతో రాణించగా.. రిషభ్ పంత్(89 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 63), శుభ్‌మన్ గిల్(108 బంతుల్లో 6 ఫోర్లతో 50) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/106) నాలుగు వికెట్లు తీయగా..ప్రభాత్ జయసూర్య, కేశర నువాంత్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. లాహిరు కుమారాకు ఒక వికెట్ దక్కింది.అనంతరం శ్రీలంక మూడో రోజు ఆట ముగిసే సమయానికి 83.4 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. క్రీజులో లాహిరు కుమార(8 బ్యాటింగ్)తో పాటు సోనాల్ దినుషా(85 బ్యాటింగ్) ఉన్నాడు. పసిందు సూర్యబండార(133 బంతుల్లో 9 ఫోర్లతో 80) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/47), మానవ్ సుతార్(3/83) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. శ్రీలంక ఇంకా 238 పరుగుల వెనుకంజలో ఉంది.



# సెమీఫైనల్ రేసు నుంచి వైదొలిగిన భారత్


## • అర్జెంటీనా చేతిలో
## 3-5 గోల్స్ తేడాతో ఓటమి



పురుషుల హాకీ వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో భారత జట్టుకు పరాభవం కలిగింది.. సోమవారం అర్జెంటీనాతో జరిగిన కీలకమైన పూల్ ఈ మ్యాచ్‌లో భారత్ 3-5 గోల్స్ తేడాతో ఘోర ఓటమి ఎదుర్కొంది. సెమీఫైనల్ చేరాలంటే కనీసం మూడు గోల్స్ తేడాతో గెలవాల్సిన తప్పనిసరి పరిస్థితిలో బరిలోకి దిగిన భారత జట్టు, ఆరంభం నుంచే తీవ్ర ఒత్తిడిలో కూరుకు పోయింది. ఈ ఓటమితో పూల్ ఈ లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయిన ఇండియా సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. పూల్ ఈ నుంచి నెదర్లాండ్స్ ఇప్పటికే సెమీఫైనల్ బెర్తును దక్కించుకుంది. మ్యాచ్ మొదలైన మొదటి నిమిషంలోనే అర్జెంటీనా ఆటగాడు జోక్విన్ తోస్కాని అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత గోల్ కీపర్ మోహిత్ ను బురిడి కొట్టించాడు. ఆ తర్వాత ఆరో నిమిషంలో నికోలస్ డెల్లా టోర్రే పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి అర్జెంటీనా ఆధిక్యాన్ని 2-0 తో రెట్టింపు చేశాడు. 10వ నిమిషంలో అభిషేక్ అందించిన పాస్‌తో సుఖ్‌జీత్ సింగ్ గోల్ కొట్టి భారత్‌ను రేసులోకి తెచ్చేందుకు ప్రయత్నించాడు. అయితే పాసింగ్ లోపాలు, బంతి నియంత్రణ కోల్పోవడం వల్ల భారత దాడులు వరుసగా నిరాశ పర్చాయి. రెండో క్వార్టర్‌లో ఎలాంటి గోల్స్ నమోదు కాకపోవడంతో హాఫ్ టైమ్ సమయానికి భారత్ 1-2 తో వెనుకంజలో నిలిచింది. మూడో క్వార్టర్ ప్రారంభమైన వెంటనే అర్జెంటీనా మరింత దూకుడు కనబర్చింది. 33వ నిమిషంలో టోమస్ డొమెనె రివర్స్ హిట్‌తో గోల్ చేసి ఆధిక్యాన్ని 3-1 కి పెంచాడు.
ఆ తర్వాత భారత డిఫెన్స్ చేసిన తప్పిదాన్ని సొమ్ము చేసుకుంటూ డొమెనె పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి స్కోరును 4-1 గా తిరుగులేని విధంగా మలిచాడు. దీంతో టోర్నమెంట్‌లో అతడి గోల్స్ సంఖ్య ఏడుకు చేరి, హర్మన్‌ప్రీత్ సింగ్ (6 గోల్స్) ను దాటాడు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ డ్రాగ్ ఫ్లిక్స్‌ను అర్జెంటీనా డిఫెండర్లు సమర్థవంతంగా అడ్డుకోవడంతో భారత్‌కు దక్కిన పెనాల్టీ కార్నర్లు వృథాగా మారాయి. 53వ నిమిషంలో లూకాస్ తోస్కాని అర్జెంటీనా తరఫున ఐదో గోల్ నమోదు చేశాడు. మ్యాచ్ చివరి నిమిషాల్లో 58వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ తన రెండో గోల్ నమోదు చేయగా, 59వ నిమిషంలో హార్దిక్ సింగ్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా చేశాడు. అయినప్పటికీ భారత్ 3-5 తో ఓటమి పాలైంది.భారత్ ఏడు లేదా ఎనిమిదో స్థానం కోసం జరిగే క్లాసిఫికేషన్ మ్యాచ్‌లలో ఆడాల్సి ఉంటుంది.

# మేధావి బిధూరి సిక్స్ సెవెన్ సెలబ్రేషన్ వైరల్

విమెన్స్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూడీపీఎల్) 2026 సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ లో యువ లెగ్ స్పిన్నర్ మేధావి బిధూరి చేసిన వినూత్న వికెట్ సంబరం ఇంటర్నెట్ లో సెన్సేషన్ గా మారి పోయింది. సెంట్రల్ ఢిల్లీ క్వీన్స్ తరఫున ఆడుతున్న బిధూరి, సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్ బ్యాటర్ నిషికా సింగ్ ను 16వ ఓవర్లో అవుట్ చేసిన తర్వాత చేసిన "6-7" సెలబ్రేషన్ అభిమానులను విపరీతంగా అలరించింది. ఆరుషి గోయల్ మిడ్ వికెట్ లో క్యాచ్ పట్టగానే బిధూరి వేళ్లతో చేసిన ఈ జెస్చర్ వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విపరీతంగా షేర్ అవుతోందని తెలుస్తోంది. మ్యాచ్ ముగిసిన తర్వాత మేధావి బిధూరి మాట్లాడుతూ ఈ సెలబ్రేషన్ వెనుక ఉన్న అసలు కారణాన్ని వివరించింది. మొదట ఆమె 12వ నంబర్ జెర్సీని తీసుకోవాలని అనుకున్నప్పటికీ, ఆ నంబర్ అప్పటికే వేరే ప్లేయర్‌కు కేటాయించడంతో ఆమె 67వ నంబర్ జెర్సీని సెలెక్టు చేసుకుంది. "ప్రస్తుతం ఈ సిక్స్-సెవెన్ ట్రెండ్ నడుస్తోంది. నా చెల్లెలు నన్ను 67వ నంబర్ జెర్సీ ధరించమని, వికెట్ పడినప్పుడు ఇలాగే సెలబ్రేట్ చేసుకోమని సూచించింది" అని మేధావి పేర్కొంది. ఢిల్లీ డొమెస్టిక్ క్రికెట్ సెటప్‌లో మేధావి బిధూరి చాలా కాలంగా స్థిరమైన ప్రదర్శన నమోదు చేస్తోంది.



అండర్-19 స్థాయిలో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించిన ఈ రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్, గత 2025 సీజన్ ఫైనల్లో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్జ్ తరఫున ఆడి 3/26 గణాంకాలతో జట్టును ఒక్క పరుగు తేడాతో ఛాంపియన్‌గా నిలపడంలో అద్భుత ప్రదర్శన కనబర్చింది. విమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2024 వేలంలోనూ ఆమె పేరు నమోదు కావడం విశేషం. మేధావి బిధూరి సెలబ్రేషన్ క్రేజ్ ఎంతలా పెరిగిందంటే భారత వెటరన్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ కూడా దీన్ని కాపీ చేసి, సరదా తీర్చుకున్నాడు. ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో నార్తాంప్టన్‌షైర్ తరఫున ఆడుతూ లాంక్షైర్ బ్యాటర్ జో మూర్స్ ను అవుట్ చేసిన తర్వాత చాహల్ ఇదే "6-7ష గెస్చర్‌తో దుమ్మురేపాడు. ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో చాహల్ చేసిన ఈ పనితో భారత మహిళా క్రికెటర్ స్టైల్ అంతర్జాతీయ స్థాయిలో మరింతగా పాపులర్ అయిందనడంలో సందేహం లేదు.

# దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947




### పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు. 'బట్వారా' సినిమా విషయంలో తాను గర్వం పడుతుంటానని, బాక్సాఫీస్ ఫలితాలు సినిమా క్వాలిటీని ప్రతిఫలించవని ఆయన తెలిపారు. తన తండ్రి కెరీర్ లో హృషికేశ్ ముఖర్జీ తీసిన 'సత్యకామ్' ఉత్తమ చిత్రంగా తాను భావిస్తానని, కాని ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ పరాజయాన్ని చవిచూసిందని సన్నీ డియోల్ చెప్పారు. అయితే 'బట్వారా' నష్టాలు రాబోయే రోజుల్లో భర్తీ అవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

C i n e m a




M a d n e s s


## తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్-గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుడుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుపడేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్-అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం


### - కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ

మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది.



### ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్ చేస్తున్నారు. డ్రెస్‌తో పాటు.. ఈ యాడ్‌లో పెంపుడు కుక్కకు రాఖీ కడుతూ కృతి కనిపించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ యాడ్‌పై ఇప్పటి వరకూ యాజమాన్యం, కృతి సనన్ స్పందించలేదు.




**బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్**

## నటనను నీ నుంచి నేర్చుకోవాల్సిందే

### - బేబీ నక్షత్రకు నటుడు ధనుష్ ప్రశంసలు


'ఇరుముడి' చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని కథ, భావోద్వేగ సన్నివేశాలు, నటీనటుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రవితేజ నటనతో పాటు ఆయన కుమార్తె పాత్రలో నటించిన బాలనటి బేబీ నక్షత్ర నటనకు విశేష ప్రశంసలు దక్కుతున్నాయి. తండ్రి-కూతుళ్ల మధ్య ఉండే అనుబంధాన్ని తెరపై ఎంతో భావోద్వేగంగా చూపించడంలో ఈ ఇద్దరి నటన కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇరుముడి' సక్సెస్ మీట్ తర్వాత దర్శకుడు శివ నిర్వాణ బేబీ నక్షత్రకు ఒక ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చారు. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు ధనుష్‌తో నక్షత్రకు వీడియో కాల్ ఏర్పాటు చేశారు. సినిమాలో ఆమె నటనను చూసిన ధనుష్ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాల్‌లో ధనుష్ మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నక్షత్ర నటనను ప్రశంసిస్తూ, ఎప్పుడైనా ఇద్దరం కలిసినప్పుడు 'నేను నీ దగ్గర నటన నేర్చుకోవాలి' అంటూ సరదాగా చెప్పారు.. ఒక స్టార్ హీరో, జాతీయ అవార్డు విజేత నుంచి ఇలాంటి ప్రశంసలు రావడంతో నక్షత్ర ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ధనుష్‌తో జరిగిన ఈ ప్రత్యేక సంభాషణను బేబీ నక్షత్ర తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. దీంతో ఈ వీడియో నెటిజన్ల దృష్టిని ఆకర్షించి వైరల్‌గా మారింది.



## నేడు విడుదలవుతున్న టాక్సిక్

### - టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్-మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు.




Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888